## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:169 | శనివారం జనవరి 10, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## కర్నూలు బస్సు ప్రమాదం తరహాలో.. రాయచోటిలో మరో దుర్ఘటన



రాయచోటి: అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని గాలివీడు రింగ్‌రోడ్డు కూడలిలో శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మదనపల్లి నుంచి కడపవైపు వెళుతున్న కంటైనర్ వాహనం ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో కంటైనర్ ముందు భాగంలో ద్విచక్ర వాహనం ఇరుక్కు పోయి.. 20 మీటర్ల దూరం ఈడ్చుకెళ్లింది. ద్విచక్ర వాహనం పెట్రోల్ ట్యాంక్ పగిలి కంటైనర్ వాహానానికి మంటలు అంటుకున్నాయి. ద్విచక్ర వాహనంపై వెళుతున్న శ్రీనివాసులు (48) అక్కడికక్కడే మృతి చెందారు.

పేజి 2లో

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో రూ.14 కోట్ల విలువైన గంజాయి పట్టివేత



హైదరాబాద్: శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కస్టమ్స్ అధికారులు తనిఖీలు చేపట్టగా.. ఖతార్ నుంచి వచ్చిన విమానంలో 14 కిలోల హైడ్రోఫోనిక్ గంజాయిని పట్టుకున్నారు. దీని విలువ రూ.14కోట్లు ఉంటుందని అంచనా. గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# ‘మీ భూమి – మీ హక్కు’.. చేసి చూపించాం

## సీఎం చంద్రబాబు

- పాసుపుస్తకాల పంపిణీ: తూర్పు గోదావరి జిల్లా రాయవరంలో రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు.
- రాజముద్ర: గతంలో ఉన్న వ్యక్తిగత ఫోటోల స్థానంలో, ప్రభుత్వ అధికారిక 'రాజముద్ర' తో కూడిన పాసుపుస్తకాలను అందిస్తున్నట్లు తెలిపారు.
- గ్రామసభలు: ఈ నెల 11వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించి రైతులకు పాసుపుస్తకాలు అందజేస్తారు.
- అవినీతి రహితం: ఒక్క రూపాయి అవినీతి లేకుండా, పారదర్శకంగా పంపిణీ జరగాలని అధికారులను ఆదేశించారు.

2లో



## ఇరుసుమండ బ్లోఅవుట్ ప్రాంతంలో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే

2లో

# పిఠాపురం వచ్చి గొడవలు చేద్దామనుకుంటే పరివేస్తా:

## పవన్‌కల్యాణ్



2లో

- పరివేస్తా: పిఠాపురంలో కావాలని గొడవలు సృష్టించి, అశాంతిని రేపాలని చూసే వారిని ఇక్కడే ఉండి పరివేస్తానని పవన్ కల్యాణ్ హెచ్చరించారు.
- శాంతిభద్రతలు: తనను లేదా పార్టీని తిట్టినా భరిస్తానని, కానీ ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే వారిని మాత్రం క్షమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పోలీసు యంత్రాంగం కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం సీరియల్ స్నాచర్‌గా వ్యవహరిస్తోంది:



2లో

- కాంగ్రెస్ ప్రభుత్వం సీరియల్ స్నాచర్‌గా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు.

## డాక్టర్ సుధాకర్ కుమారుడికి ఉద్యోగం..

### కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం: అనిత

- గతంలో సహకార శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ సుధాకర్ కుమారుడు లలిత్ ప్రసాద్ కు పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.
- ఆయనను గ్రూప్-2 కేడర్ కింద రెవెన్యూ శాఖలో డిప్యూటీ తహసీల్దార్‌గా నియమిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపింది.



## ఐదో రోజూ నష్టాలే.. 25,700 దిగువకు నిఫ్టీ



2లో

## 7.83 లక్షల మందికి వైకుంఠ ద్వార దర్శనం..



## 44లక్షల లడ్డూల విక్రయం: తితిదే ఛైర్మన్

తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) పరిధిలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమష్టి కృషితోనే వైకుంఠ ద్వార దర్శనాలు విజయవంతం చేశామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. వైకుంఠద్వార దర్శనాలు విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా తిరుమలలో అత్యంత వైభవంగా వైకుంఠద్వార దర్శనాలు నిర్వహించినట్లు చెప్పారు. రికార్డు స్థాయిలో 7.83 లక్షల మంది భక్తులు వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా తితిదే కల్పించిన ఏర్పాట్లపై 93 శాతం మంది భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారని వెల్లడించారు. ఈ మేరకు తిరుమలలో తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఎస్వీ సుబ్బరాయుడు, తితిదే సీవీఎస్‌వో మురళీకృష్ణతో కలిసి బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడారు.

పేజి 2లో

## నేనున్నా.. కష్టపడి బాగా చదువుకోండి..



నవీన్, అజయ్‌లకు చెక్కు అందజేస్తున్న కేసీఆర్

‘ఎలాంటి ఆపద వచ్చినా అండగా నేనుంటా. కష్టపడి బాగా చదువుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలి బిడ్డా..’ అంటూ మాజీ సీఎం కేసీఆర్ నిరుపేద విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో ఇటీవల జరిగిన విద్యుత్తు ప్రమాదంలో సత్తయ్య అనే రైతు మృతి చెందారు. ఆయన కుమారుడు నవీన్ బీటెక్ చదువుతున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో చదువు ఆపేసే పరిస్థితి వచ్చింది. ఇదే గ్రామానికి చెందిన మరో నిరుపేద రైతు పెద్దోళ్ల సాయిలు కొన్నేళ్ల కిందట మృతి చెందారు. ఆయన కుమారుడు అజయ్ ఇంజినీరింగ్ విద్యార్థి.

పేజి 2లో

# గడ్డం ప్రణేష్ కుటుంబానికి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పరామర్శ

## ప్రభుత్వ సహాయంపై భరోసా

## గ్రామ సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు

ఎల్కతుర్తి జనవరి 09(జనసముద్రం)



వీరనారాయణపూర్ గ్రామ సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందిన గడ్డం ప్రణేష్ కుటుంబాన్ని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పరా మర్శించారు. ఈ సందర్భంగా ప్రణేష్ నివాసానికి వెళ్లిన మంత్రి, ఆయన భార్య మరియు పిల్లలను ఓదార్చి, ఈ కఠిన సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. ప్రణేష్ ఆకస్మిక మృతి కుటుంబాన్ని తీవ్రంగా కుదిపేసిందని పేర్కొన్న మంత్రి, ప్రభుత్వం వారి వెంట ఉందని భరోసా ఇచ్చారు. కుటుంబానికి అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు ప్రభుత్వం తరఫున అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా పిల్లల భవిష్యత్ విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు పలువురు గ్రామస్తులు పాల్గొని కుటుంబానికి సంఘీభావం తెలిపారు.

# సెక్యూరిటీ గార్డ్ సన్మానించిన బి ఎస్ పి రాష్ట్ర నాయకులు దార్ల శివరాజ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 9

మహబూబబాద్ పట్టణ పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రిలో జి జి హెచ్ సెక్యూరిటీ గార్డ్ కొమ్ము శరత్ కుమార్ ను శాలువాతో సన్మానించిన బి ఎస్ పి రాష్ట్ర నాయకులు దార్ల శివరాజ్. ఈ సందర్భంగా దార్ల శివరాజ్ మాట్లాడుతూ నిన్న మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని జి జి హెచ్ లో బీహార్ కు చెందిన సైకో హాస్పిటల్ లోకి చొరబడి హాస్పిటల్ సిబ్బందినీ మరియు రోగులను కత్తులతో బెదిరించి దాడి చేయబోగా అక్కడ అనేక మంది ఉన్నా అందరి భయపడి పారిపోతే ధైర్యంతో అతన్ని అడ్డుకుని, చేతిలో కత్తి, కత్తెర వున్నా సరే డ్యూటీయే కర్తవ్యంగా ప్రాణాలకు తెగించి సైకో ను అడ్డుకుని, అదుపు చేయడం అభినందనీయం అని ఆయన అన్నారు. శరత్ ధైర్యం తో సైకో ను అడ్డుకోతే అనేక మంది పై కత్తి తో దాడికి పాల్పడే ప్రమాదం ఉండేది ఆయన అన్నారు. ఈ పెనుగులాటలతో శరత్ పై సైకో దాడి పాల్పడగా స్వల్ప గాయం అయ్యింది అనీ అయినా సరే శరత్ తన వృత్తి నీ మర్చిపోలేదు అని ఇది అందరికీ సాధ్యం అయ్యే పని కాదు అని అతన్ని ధైర్యాన్ని మెచ్చుకుని జి జి హెచ్ లో తనకు సన్మానం చేయడం జరిగింది అని శివరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది బాబా, శరత్, మనోజ్, అశోక్, బిక్షపతి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

# మల్కాజిగిరిలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు





మేడ్చల్ మల్కాజిగిరి

09 జనవరి, జన సముద్రం న్యూస్

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు శుక్రవారం మల్కాజిగిరిలో ఘనంగా నిర్వహించబడ్డాయి. మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఆనంద్‌బాగ్ రామచంద్ర సీసీపీఎల్ సమీపంలో మల్కాజిగిరి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి.ఎన్.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైనంపల్లి హనుమంతరావు సతీమణి మైనంపల్లి వాణి హాజరై భారీ కేకును కట్ చేసి, అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి.ఎన్.వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో సుమారు 2,000 మందికి అన్నదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా సోదరీమణులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 7.83లక్షల మందికి వైకుంఠ ద్వార దర్శనం..

## 44లక్షల లడ్డూల విక్రయం: తితిదే ఛైర్మన్

మొదటి పేజీ తరువాయి

“2023లో 6.47 లక్షల మంది, 2024లో 6.83 లక్షల మంది భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. గతేడాదితో పోల్చితే ఈసారి లక్ష మంది భక్తులు అధికంగా దర్శనం చేసుకున్నారు. 10 రోజుల్లో రూ.41 కోట్లు హుండీ ఆదాయం సమకూరింది. 44 లక్షల లడ్డూలు విక్రయించారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది 10 లక్షల లడ్డూలు అదనంగా విక్రయించాం. గతేడాది కంటే 27 శాతం అదనంగా భక్తులకు అన్నప్రసాదాలు అందించగలిగాం. 50టన్నుల సంప్రదాయ పుష్పాలు, 10 టన్నుల పండ్లు, 4 టన్నుల కట్ ఫ్లవర్స్‌తో అలంకరణలు అద్భుతంగా చేశాం. కల్యాణకట్ట సేవలు, పారిశుద్ధ్యం, వైద్య సేవల ఏర్పాట్లు భక్తులకు ఎంతో ఉపయోగపడ్డాయి. ప్రణాళిక ప్రకారం క్యూలైన్ల వద్ద మార్పులు చేయడం ద్వారా అంచనా కంటే అధిక సంఖ్యలో భక్తుల వైకుంఠ ద్వార దర్శనాలు చేసుకున్నారు” అని బీఆర్ నాయుడు తెలిపారు.

శ్రీవాణి ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్‌కు విశేష స్పందన..

శ్రీవాణి ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్‌కు భక్తుల నుంచి విశేష ఆదరణ వస్తోందని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమలలో ఆఫ్‌లైన్‌లో జారీ చేసే 800 శ్రీవాణి దర్శన టికెట్లను ఇవాళ్టి నుంచి ప్రయోగాత్మకంగా ఆన్‌లైన్ విధానంలో జారీ చేయాలని తితిదే నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఇవాళ ఉదయం 9 గంటలకు ఆన్‌లైన్‌లో శ్రీవాణి దర్శన కోటా టికెట్లను తితిదే విడుదల చేసింది. కోటా విడుదల చేసిన 7 నిమిషాల్లోనే 800 టిక్కెట్లు బుకింగ్ చేసుకున్నారు. టికెట్లు పొందిన భక్తులకు ఇవాళ సాయంత్రం 4 గంటలకు శ్రీవారి దర్శనం కల్పించనున్నారు. తిరుపతి ఎయిర్‌పోర్టులో యథవిధిగా ఆఫ్‌లైన్ కరెంట్ బుకింగ్ విధానం (రోజుకు 200 శ్రీవాణి టికెట్లు) కొనసాగుతుందని తితిదే తెలిపింది.

# డాక్టర్ సుధాకర్ కుమారుడికి ఉద్యోగం..

మొదటి పేజీ తరువాయి

అమరావతి: వైకాపా ప్రభుత్వ హయాంలో వేధింపులతో మృతిచెందిన డాక్టర్ సుధాకర్ కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌కు హోంమంత్రి అనిత ధన్యవాదాలు తెలిపారు. సహకార శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సుధాకర్ కుమారుడు లలిత్‌ప్రసాద్‌కు ఉద్యోగ హోదా పెంచి గ్రూప్-2 సేవల కింద రెవెన్యూ శాఖలో డిప్యూటీ తహసీల్దారుగా నియమించింది. ఈ నేపథ్యంలో అనిత స్పందించారు.

మాస్క్ అడిగినందుకు జగన్ ప్రభుత్వం ఆనాడు సుధాకర్‌ను ఎంతలా చిత్రహింసలకు గురిచేసిందో ప్రజలంతా చూశారని అనిత అన్నారు. ఆయనతో పాటు ఆ కుటుంబం పడిన మానసిక వేదనను ప్రత్యక్షంగా చూశానని గుర్తుచేశారు. జగన్ దురహంకారానికి బలైన సుధాకర్‌ను తిరిగి తీసుకురాలేమని.. ఆయన కుమారుడికి డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించడం దళితుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు బాధ్యత తీసుకుని సుధాకర్ కుటుంబానికి న్యాయం చేశారన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం సీరియల్ స్నాచర్‌గా వ్యవహరిస్తోంది:

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం సీరియల్ స్నాచర్‌గా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ఉర్దూ వర్సిటీ భూములకు సంబంధించి ప్రభుత్వ నోటీసుల నేపథ్యంలో నందినగర్‌లో విద్యార్థులతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో కేటీఆర్ మాట్లాడారు.

“ప్రభుత్వం భూములు లాక్కోవడం ఇదే మొదటిసారి కాదు. జయశంకర్ వ్యవసాయ వర్సిటీ నుంచి 100 ఎకరాలు తీసుకున్నారు. విద్యార్థులు పోరాడినా ఆందోళనను అణచివేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోనూ ఇదే విధమైన భూదందా చేశారు. అక్కడ 400 ఎకరాలు తీసుకునేందుకు యత్నించారు. సుప్రీంకోర్టు సీజే సుమోటోగా తీసుకుని ఆదేశాలు ఇచ్చేవరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదు”అని కేటీఆర్ అన్నారు.

# నేనున్నా..

## కష్టపడి బాగా చదువుకోండి..

మొదటి పేజీ తరువాయి

వీరి దీన పరిస్థితి తెలుసుకున్న కేసీఆర్ పిలిపించి మాట్లాడారు. ఆ విద్యార్థులు, తల్లులు గురువారం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రానికి రాగా చెక్కులను అందజేశారు. ఉన్నత చదువులకయ్యే ఖర్చంతా భరిస్తానని భరోసా ఇచ్చారు.

# ఐదో రోజూ నష్టాలే..

## 25,700 దిగువకు నిఫ్టీ

మొదటి పేజీ తరువాయి



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఐదో రోజూ నష్టాల్లోనే ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలు, ఎఫ్ఐఐల అమ్మకాలు ప్రభావం చూపాయి. ముఖ్యంగా రియల్టీ, కన్జ్యూమర్ డ్యూరబుల్స్, ఆటో స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 600 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ మళ్లీ 25,700 దిగువకు చేరింది. గడిచిన ఐదు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 2,200 పాయింట్లకు పైగా పతనమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లపై ఆ దేశ సుప్రీంకోర్టు నేటి (శుక్రవారం) రాత్రి తీర్పు వెలువరించనుంది. ఒకవేళ ఆయనకు వ్యతిరేకంగా తీర్పు వస్తే మన మార్కెట్లకు ఊరట కలుగుతుంది. అనుకూలంగా తీర్పు వస్తే ఆయా దేశాలపై మరిన్ని టారిఫ్‌లు విధించేందుకు ఊతం ఇచ్చినట్లు అవుతుంది. ఇది మార్కెట్లకు ప్రతికూల అంశం. ఈ నేపథ్యంలో ఈ వారాంతంలో మదుపర్లు అప్రమత్తత పాటించారు. సెన్సెక్స్ ఈ రోజు ఉదయం 84,022.09 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,180.96) నష్టాల్లో ప్రారంభమైంది. ఉదయం కాసేపు లాభాల్లో కదలాడిన సూచీ.. తర్వాత నష్టాల్లోకి జారుకుంది. మధ్యాహ్నం తర్వాత మరింత అమ్మకాల ఒత్తిడి ఎదురైంది. ఇంట్రాడేలో 83,402.28 వద్ద కనిష్ఠాలను తాకిన సూచీ.. చివరకు 604.72 పాయింట్ల నష్టంతో 83,576.24 వద్ద ముగిసింది. నిఫ్టీ 193.55 పాయింట్ల నష్టంతో 25,683.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.16గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ప్రధానంగా ఎన్టీపీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, అదానీ పోర్ట్స్, భారతీ ఎయిర్‌టెల్, సన్‌ఫార్మా షేర్లు నష్టపోయాయి. ఏషియన్ పెయింట్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బీఈఎల్, రిలయన్స్, ఎటెర్నల్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 62.12 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4,471 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# ‘మీ భూమి - మీ హక్కు’.. చేసి చూపించాం

మొదటి పేజీ తరువాయి

రాయవరం: కరోనా సమయంలోనూ రైతులు పనిచేసి అందరికీ అన్నం పెట్టారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాయవరంలో పర్యటించిన సీఎం చంద్రబాబు.. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతుల భూమి పత్రాలపై జగన్ ఫొటో ఎందుకు వేశారో అర్థం కాలేదన్నారు. గత ప్రభుత్వ నేతలవి ప్రమాదకరమైన ఆలోచనలని.. ‘మీ భూమి – మీ హక్కు’ అని ఎన్నికల ప్రచారంలోనే తాము చెప్పినట్లు గుర్తు చేశారు. రాజముద్ర వేసి పాస్‌బుక్‌లు ఇస్తామని హామీ ఇచ్చామని, దాన్ని ఇప్పుడు నెరవేర్చామని తెలిపారు.

“గ్రామసభలు ఏర్పాటు చేసి రైతులకు ఈనెల 11 వరకు పాస్‌బుక్‌లు ఇస్తున్నాం. ఒక్క రూపాయి అవినీతి లేకుండా చూడాలని అధికారులకు చెప్పా. ఎమ్మార్వోలు, ఆర్డీవోలు, మిగతా సిబ్బంది మనసుపెట్టి పనిచేయాలి. వచ్చే నెలలో మళ్లీ సర్వే చేసి పాస్‌బుక్‌లు ఇస్తాం. ఒక్కసారి ప్రింట్ అయ్యాయంటే ఇక జీరో మిస్టేక్స్ ఉండాలి. భూమికి సంబంధించి 29 అంశాలపై ఫిర్యాదులు వచ్చాయి. అన్నింటినీ పరిష్కరిస్తున్నాం. 22-ఏ భూములపై వచ్చిన సమస్యలన్నీ తొలగిస్తున్నాం. రైతుల భూరికార్డులన్నీ బ్లాక్‌చైన్‌లో భద్రంగా ఉంటాయి. ఎవరైనా భూకబ్జా చేయాలంటే భయపడేలా చర్యలు తీసుకుంటాం. చిన్న చిన్న భూతగాదాలు పెట్టుకోవద్దని ప్రజలందరినీ కోరుతున్నా. కుటుంబసభ్యులు, బంధువులతో వివాదాలు వద్దు. గొడవలు పడి కోర్టులకు వెళ్తే జీవితమంతా ఖర్చయిపోతుంది”అని సీఎం చంద్రబాబు తెలిపారు.

# ఇరుసుమండ బ్లోఅవుట్ ప్రాంతంలో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే

మొదటి పేజీ తరువాయి

అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండలో సంభవించిన బ్లోఅవుట్ ప్రాంతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఏరియల్ సర్వే నిర్వహించారు. హెలికాప్టర్‌లో విహంగవీక్షణం ద్వారా ప్రమాద ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ఘటనపై ఓఎన్జీసీ అధికారులు, కోనసీమ జిల్లా కలెక్టర్ మహేశ్ కుమార్ తదితరులతో రాయవరంలో సమీక్ష నిర్వహించారు. బ్లోఅవుట్ నియంత్రణకు సంబంధించిన చర్యలను సీఎం అడిగి తెలుసుకున్నారు. మంటల కారణంగా దెబ్బతిన్న కొబ్బరిచెట్లకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. మరోవైపు, ఐదో రోజు కూడా బ్లోఅవుట్ అదుపులోకి రాలేదు. ఓఎన్జీసీ అధికారులు పూర్తిస్థాయిలో మంటల్ని నియంత్రించేందుకు శ్రమిస్తున్నారు. వాటర్ అంబ్రెల్లా ప్రక్రియ కొనసాగుతోంది.

# పిఠాపురం వచ్చి గొడవలు చేద్దామనుకుంటే ఏరివేస్తా:

మొదటి పేజీ తరువాయిమొదటి పేజీ తరువాయి



పిఠాపురం: పిఠాపురంలో ఏ చిన్న సంఘటన జరిగినా వైరల్ చేస్తున్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. పిఠాపురంలో కొబ్బరాకు, తాటాకు పడినా ఏదో జరిగిందని ప్రచారం చేస్తున్నారని అసహనం వ్యక్తంచేశారు. అవాస్తవాలను వైరల్ చేయడం మానుకోవాలని హితవు పలికారు. పిఠాపురంలో నిర్వహించిన ‘పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు’ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు పలు స్టాళ్లను మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్‌తో కలిసి ఆయన సందర్శించారు. “పిఠాపురం సంక్రాంతి ఉత్సవాలకు చిరునామా కావాలి. ఈ పండుగ అన్ని మతాలు జరుపుకొనే స్థాయికి ఎదగాలి. తెలంగాణకు ఆంధ్రా ప్రాంత ప్రజల ప్రేమను తీసుకెళ్లాలి. అక్కడి సోదరీమణులను సంక్రాంతికి ఆహ్వానించి.. వారికి గోదావరి జిల్లాల ఆతిథ్యాన్ని రుచి చూపాలి. సంక్రాంతి అంటే కోడిపందేలు, జూదాలు మాత్రమే కాదు. ఈ సరదాలను నేను కాదనడం లేదు.. చేసేవాళ్లు చేసుకోండి. కానీ వాటికే పరిమితం కాకూడదు. పిఠాపురం.. దేశానికి చాలా కీలకమైన శక్తిపీఠం. శ్రీపాద శ్రీవల్లభుడు వెలసిన నేల ఇది. ఇక్కడి నుంచి నేను పోటీ చేయడం భగవంతుడి సంకల్పం. పిఠాపురం అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాం. నన్ను బలోపేతం చేస్తే మరింతగా పనిచేస్తా. అధికారం ఉన్నా లేకపోయినా ఆఖరి శ్వాస వరకు ఇక్కడి ప్రజల కోసం పనిచేస్తాను. పులివెందులలో సొంత బాబాయ్‌ని చంపినా అది వార్త కాదు.. పిఠాపురంలో స్కూల్ పిల్లలు కొట్టుకున్నా అది పెద్ద వార్త అవుతుంది. పిఠాపురం వచ్చి గొడవలు చేద్దామనుకుంటే ఇక్కడ కూర్చొని ఏరివేస్తాను. గత ప్రభుత్వంలో బూతులు తిట్టడం, కేసులు పెట్టడం చేశారు. పిఠాపురంలో మళ్లీ అలాంటివి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. శాంతి భద్రతల విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలి. నా మాటలు మెత్తగా.. చేతలు గట్టిగా ఉంటాయి. నన్ను అన్నా.. పార్టీని అన్నా భరిస్తా. ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే వారిని మాత్రం క్షమించను. సీఎం చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి చాలా అవసరం. కూటమి నేతలు పొత్తులను బలహీనం చేసే ప్రయత్నం చేయొద్దు. ప్రజలను ఎలా కాపాడాలి అనే అంశంపై నాకు, చంద్రబాబుకు పూర్తి అవగాహన ఉంది” అని పవన్ అన్నారు.

# కర్నూలు బస్సు ప్రమాదం తరహాలో.. రాయచోటిలో మరో దుర్ఘటన

మొదటి పేజీ తరువాయి

సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. ఐరన్ లోడ్‌తో వెళుతున్న కంటైనర్ ముందు భాగం పూర్తిగా కాలిపోయింది. ఇటీవల కర్నూలులో జరిగిన బస్సు ప్రమాద ఘటన తరహాలోనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు తెలిపారు. మృతి చెందిన శ్రీనివాసులు.. స్వస్థలం రాయచోటి మండలం కంచరపల్లెగా పోలీసులు గుర్తించారు. మృతుడి భార్య ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లింది. ముగ్గురు పిల్లలతో కలిసి జీవనం సాగిస్తున్న శ్రీనివాసులు దుర్మరణం కుటుంబీకులను విషాదంలోకి నెట్టింది. ప్రమాద ఘటనపై పట్టణ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# వాలిడేషన్ ఆఫ్ పెన్షన్ ఆక్ట్ కు వ్యతిరేకంగా బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ కరీంనగర్ ఆధ్వర్యంలో మాస్ ధర్నా

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 09**

నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్ అసోసియేషన్ అండ్ ఫోరమ్ ఆఫ్ సివిల్ పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపుమేరకు కరీంనగర్ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందు ప్రధాన కార్యదర్శి గర్రెపల్లి రాజమౌళి ఆధ్వర్యంలో మాస్ ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం బిఎస్ఎన్ఎల్ డిప్యూటీ జనరల్ మేజర్ పొన్నం అజయ్ గారికి మెమోరాండం అందజేసినారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్( టా ప్ర )కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ సంవత్సరాల తరబడి కొట్లాడి పెన్షనర్స్ కు పెన్షన్స్ సాధించి పెట్టిన బిఎస్ నకారా ఆశయాలను వమ్ము చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సవరణలు పెన్షనర్స్ బిల్లు 2025 లో భాగంగా వాలిడేషన్ ఆఫ్ పెన్షన్ ఆక్ట్ తీసుకురావడానికి ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వ ఆలోచనను తీవ్రంగా ఖండించినారు .ఈ యాక్ట్



ప్రకారము పెన్షనర్స్ రెండు విధాలుగా విభజించబడి 31 డిసెంబర్ 2025 నాటికి పదవీ విరమణ పొందిన పెన్షనర్స్ ఇకముందు తమ పెన్షన్ లో ఎలాంటి పెరుగుదల లేకుండా నిరోధించే ఈ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. కేంద్ర ప్రభుత్వ పెన్షనర్స్ తో పాటు బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ కు కూడా వేతన సవరణ వర్తించినట్లు కేంద్ర ప్రభుత్వం ఎనిమిదవ వేతన సవరణ సంఘాన్ని ఆదేశించాలని కోరినారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు జనవరి 2026 నుండి వేతన సవరణ అమలు పరచి కమ్యూ టేషన్ రికవరీ పీరియడ్స్ 12 సంవత్సరాలకు కుదించాలని అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ 65 సంవత్సరముల నుండి అమలు పరచి ఈపీఎస్ పెన్షనర్స్ కు కనీస వేతనము 9000 రూపాయలు నిర్ణయించి నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని అన్నారు .ఎనిమిదోవ వేతన సంఘము ఎన్పీఎస్ యుపిఎస్ పెన్షన్ విధాన రద్దు కొరకు సిఫారసు చేస్తూ పాత పెన్షన్ విధానము అమలు పరచబడునట్లు నివేదికలో పొందుపరచి పెన్షనర్లు ఏ చీకు చింతా లేకుండా సమాజంలో గౌరవంగా జీవించేటట్లు చూడాలని కోరినారు. కార్యక్రమంలో టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ కోశాధికారి ఇరువంటే తిరుమలయ్య, బిఎస్ఎన్ఎల్ అసోసియేషన్ అధ్యక్షుడు పి ఆదినారాయణ ,నాయకులు జి అంబరీష్, సిహెచ్ రాములు, ఎస్ భద్రయ్య, ఐ సుదర్శన చారి, కే స్వామి రెడ్డి, సిహెచ్ సత్యనారాయణ, వి.వి గిరి, వి సహదేవ్ తదితరులు పాల్గొని విజయవంతం చేసినారు

# రైతు సంక్షమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం వారి జీవితాల్లో వెలుగులు నింపుతుంది ఎమ్మెల్యే జారే

**జనసముద్రం న్యూస్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట.**

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో రైతులకు ఉపయోగపడే అనేక కీలక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ చేనేత మార్కెటింగ్ టెక్స్టైల్స్ శాఖల మంత్రి తుమ్మల, నాగేశ్వరరావు.రాష్ట్ర నీటిపారుదల సి.ఏ.డి ఆహార పౌర సంబంధాల శాఖల మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి.ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో సి.సి రోడ్ల నిర్మాణానికి బాలికల కోసం హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు అలాగే వ్యవసాయ యాంత్రీకరణ పథకం జాతీయ సహజ వ్యవసాయ మిషన్ ను అధికారికంగా



ప్రారంభించారు. భూసార,పరీక్షలు మొక్కల విశ్లేషణకు ఉపయోగపడే ఆధునిక ప్రయోగశాలను ప్రారంభించి సహజ వ్యవసాయంపై ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు వివరించారు వ్యవసాయ ఉత్పాదకత పెంపుదల ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచుకునే విధానాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.అనంతరం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వారి సూచనలను నేరుగా విని రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పై స్పష్టత కల్పిస్తూ, వ్యవసాయ రంగ అభివృద్ధిపై ప్రత్యేక సమావేశం (రైతు మేళ) నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఐ.టి.డి.ఏ పిఓ బి. రాహుల్ భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు,జిల్లా స్థాయి ఉన్నత అధికారులు ఆయా శాఖల అధికార యంత్రాంగం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రైతు సంక్షమమే లక్ష్యంగా, ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావాలన్నదే తమ ధ్యేయమని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు.

# నీళ్ల కోసం గ్రామపంచాయతీ ఎదుట ఖాళీ బిందెలతో మహిళల ధర్నా

- **రెండు నెలలుగా నీళ్లు రావడంలేదని మహిళల అరణ్య రోదన**
- **పట్టించుకోని అధికారులు మరియు గ్రామపంచాయతీ పాలకవర్గం**
- **తమకు నీళ్లు అందించాలని మహిళల ధర్నా**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో గత రెండు నెలలుగా నీళ్లు రావడంలేదని మహిళలు



ఆవేదన వ్యక్తం చేస్తూ శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో నిరసన ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ.... రెండు నెలల నుండి నల్లాలు రాక నీళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు గ్రామపంచాయతీ కార్యదర్శి కి ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని అధికారులు మరియు గ్రామపంచాయతీ కార్యవర్గం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు పండుగ సమీపిస్తున్న కనీసం వాడుకోవడానికి కూడా నీళ్లు లేక బోర్ల కానుండి బిందెలతో మోసుకుంటున్నామని తెలిపారు ఈ ఇబ్బందులను జిల్లా కలెక్టర్ మరియు ఉన్నత అధికారులు వెంటనే స్పందించి తమకు నీళ్లు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో..... మన్నూరు పూర్ణమ్మ, కటకం ఈశ్వరమ్మ , లింగమ్మ, తడకమళ్ల గంగమ్మ, తడకమళ్ల యాదమ్మ తడకమళ్ల హేమలత, పానగంటి స్వప్న, కటకం రమ, జ్యోతి, కటకం రవి, బొంకూరి మల్లేష్ , తడకమళ్ల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ శారీరక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి,

- **మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 9, 2026:**

ప్రతి ఒక్కరూ శారీరక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా అన్ని రంగాలలో ఆత్మస్థైర్యంతో రాణించవచ్చని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం సి ఎం కప్ క్రీడలు 2025లో భాగంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐ. బి. చౌరస్తాలో మంచిర్యాల డి.సి.పి. ఎ. భాస్కర్, ఎ.సి.పి. ఆర్. ప్రకాష్, మంచిర్యాల జిల్లా యువజన క్రీడా సేవల శాఖ అధికారి హనుమంత రెడ్డి, ఇతర అధికారులు, క్రీడాకారులతో కలిసి టార్చ్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ తెలంగాణ క్రీడల సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సి ఎం కప్ 2025 2వ




ఎడిషన్ క్రీడా పోటీలను మంచిర్యాల జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు. క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని, చేసే ప్రతి పనిలో ఏకాగ్రత పెరుగుతుందని, అన్ని రంగాలలో రాణించవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి విద్యా సంస్థలు కొంత సమయం ఆటలు, క్రీడలకు కేటాయించాలని



తెలిపారు. సి ఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో పోటీలు నిర్వహించి గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి క్రీడా పోటీలలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్టా టెడ్ ఎడ్ టాక్స్ విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన వేముల వర్షిత

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 09**

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ మరియు ఎస్సీఆర్టీ తెలంగాణ వారి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ డైట్ లో టెడ్ ఎడ్ స్టూడెంట్ టాక్స్ అదే విధంగా తెలంగాణ ఇంగ్లీష్ ఒలింపియాడ్ జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సీనియర్ కేటగిరి టెడ్ ఎడ్ టాక్స్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) హుజురాబాద్ పదవ తరగతి విద్యార్థిని వేముల వర్షిత ప్రథమ స్థానాన్ని పొంది, రాష్ట్రస్థాయికి ఎంపిక అయింది. తను ఎన్నుకున్న అంశంలో న్యాయ నిర్ణేతలను, అధికారులను



ఉపాధ్యాయులను తన ప్రసంగంతో అందరిని ఆకట్టుకుని రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడాన్ని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ మొండయ్య , సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్ అశోక్ రెడ్డి , ఎల్టా ప్రతినిధులు వినయధర్ రాజు, వేణుగోపాల చారి, శ్రీనివాస్ మరియు ప్రవీణ్ కుమార్ లు వర్షితను మరియు మెంటార్ టీచర్ అర్చన జవహర్ అవస్తి ని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి తిరుమల ,రాష్ట్ర స్థాయిలో ఇదే విధమైనటువంటి ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానం పొందాలని ఆకాంక్షించారు. వర్షిత మరియు గైడ్ మెంటార్ టీచర్ అర్చన జవహర్ అవస్తి ని అభినందించారు.

# రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి

**విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు హుజురాబాద్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు**

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా జనవరి 09**



రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు పేర్కొన్నారు. రోడ్డుభద్రతా మాసోత్సవాల సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ హై స్కూల్ ఆవరణలో విద్యార్థులకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుభద్రతా నిబంధనలను ఆచరణలో పెడితే ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు మాట్లాడుతూ...రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం జాతీయ రోడ్డు భద్రతా మాసంలో పాదచారుల భద్రత కోసం, జిబ్రా క్రాసింగ్‌లను గుర్తించి, వాటిని ఉపయోగించాలని ప్రచారం చేయాలి.పాదచారుల బోర్డులు ఏర్పాటు చేసి, "ఆగి, చూసి, ఎడమ, కుడి, ఎడమ" వంటి నియమాలు పాటించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ స్కూల్ కరెస్పాండెంట్ కోటేశ్వర్లు, రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ సురేష్ , విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఏసీబీకి చిక్కిన గానుగబండ గ్రామ పంచాయతీ కార్యదర్శి... బర్పటి కృష్ణ

**అతని ఇంటిలో సోదాలు జరుపు తున్న అధికారులు**

**జనవరి 9 జనసముద్రం న్యూస్ తుంగతుర్తి**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఓ వ్యక్తి ఇంటి నిర్మాణం అనుమతి కోసం కార్యదర్శి సంప్రదించాడు అతడు 6000 రూపాయలు లంచంగా ఇస్తేనే అనుమతి ఇస్తానని చెప్పడం జరిగింది ఆ వ్యక్తి ఏసీబీలను ఆశ్రయించాడు చేసేది లేక 6000,వేల రూపాయలు పంచాయతీ కార్యదర్శికి ఇస్తుండగా అధికారులు అతనిని ఉన్నఫలంగా పట్టుకోవడం జరిగింది ఏసీబీ అధికారుల ఆధీనంలో శుక్రవారం నల్లగొండ జిల్లా ఏసీబీ డిఎస్పి జగదీష్ చంద్ర తోపాటు సంబంధిత అధికారులు కుక్కడం గ్రామంలో ఉన్న తన సొంత ఇంటిని సోదా చేయడం చేయడం జరిగింది



అనంతరం కృష్ణను కోర్టులో హాజరు పరుస్తున్నామని సంబంధిత అధికారి తెలపడం జరిగింది

# వినాయక్ నగర్ లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్...

**మేడ్చల్ మల్కాజిగిరి,09 జనవరి జనసముద్రం న్యూస్..**

మల్కాజిగిరి నియోజకవర్గం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వెస్ట్ కాకతీయ నగర్‌లో రూ.16 లక్షల వ్యయంతో నూతన రోడ్ పనులను కార్పొరేటర్ రాజ్యలక్ష్మ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఎఈ నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ సాగర్, వెంకటేష్, కాలనీ అధ్యక్షుడు బాబురావు గౌడ్ పాల్గొన్నారు. అలాగే కాలనీ వాసులు రాజేష్, తిప్పరెడ్డి, లలిత, ఉష కిరణ్, పుష్పతో పాటు బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, మల్లేష్, సాయి సురేష్,



జగదీష్, శృకేష్, రమేష్, శ్రీనివాస్, గురువయ్య తదితరులు హాజరయ్యారు.

# తుంగతుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వార్షికోత్సవం...

**ముఖ్య అతిథులుగా ఇంటర్మీడియట్ విద్య మరియు తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా**

**జనవరి 9 జనసముద్రం న్యూస్ తుంగతుర్తి**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక జూనియర్ కళాశాలలో వార్షికోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఇంటర్మీడియట్ విద్యాధికారి భాను నాయక్ మరియు తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయి బాబా ఇరువురు ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్య యొక్క గొప్పతనాన్ని దాని యొక్క ఆచరణను విద్య అనేది ఎంత ఎత్తుకు ఎదగాలన్న కారణం విద్యనని విద్య లేకపోతే అభివృద్ధి శూన్యమని తెలియజేశారు కాబట్టి రాబోయే సమాజంలో ఈ



దేశానికి మీరే దిశ నిర్దేశకులు కావాలని తెలియజేశారు అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది అనంతరం ఇరువురిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన ఆచార్యులు రాజారాం ఆచార్యుల బృందం పుల్లయ్య నాగయ్య సతీష్ భూమయ్య తదితరులు పాల్గొన్నారు

# ఔదర్యాన్ని చాటుకున్న తక్కెళ్ళపల్లి ప్రభాకర్ రావు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 9 మహబూబాబాద్ జిల్లా**

మండలంలోని మాధవాపురం ఉన్నత పాఠశాలలో ఇటీవల పదవీ విరమణ పొందిన తక్కెళ్ళపల్లి ప్రభాకర్ రావు వారి తల్లిదండ్రులైన తక్కెళ్ళపల్లి సుగుణమ్మ, అప్పారావు గార్ల జ్ఞాపకార్థం పాఠశాల అభివృద్ధి పనులకు 30 వేల రూపాయల చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయులు వలబోజు స్నేహలత కి అందించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ "తను పదవీ విరమణ పొందిన పాఠశాల పై మమకారంతో ఈ చెక్కును అందజేస్తున్నట్లు తెలియజేశారు". అనంతరం




పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్నేహలత ప్రభాకర్ రావు ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ సోమ గోవర్ధన్ పాఠశాల ఉపాధ్యాయ బృందం నాగయ్య, రమాదేవి, పరమాత్మ చారి, బాబు రెడ్డి, సుజాత, సౌభాగ్య, హైమవతి, మమత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# టీచర్ల టెట్ పరీక్షను రద్దు చేయాలి!

**•పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలి!!**

**•రాచకొండ ఉపేందర్, టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 9

మహబూబాబాద్ జిల్లా లో సీనియర్ టీచర్లకు టెట్ పరీక్ష నుంచి నుంచి మినహాయింపు ఇవ్వాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాథమికోన్నత పాఠశాల బ్రాహ్మణపల్లి లో



మధ్యాహ్నభోజన సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల , విద్యారంగ సమస్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నేడు దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారని తెలిపారు.సర్వీసులో ఉన్న టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, జాతీయ పెన్షన్ పథకం రద్దు చేసి ఉద్యోగుల భద్రతకోసం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమికోపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని, అశాస్త్రీయమైన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, పాఠశాలల విలీనం, మూసివేతను ఆపివేసి అందరికీ సమానమైన నాణ్యమైన విద్య అందించే కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన ప్రదర్శన లో ప్రధానోపాధ్యాయులు ధారావత్ బద్రు, ఉపాధ్యాయులు పాలకుర్తి మౌనిక, మాడిశెట్టి సూర్య ప్రకాష్, గొట్టిముక్కల పవన్ రాజ్, కుప్పం సూర్య తేజ, బానోత్ శంకర్, గిద్దె శృతి పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్

జనవరి 9, 2026:





ప్రజా సంక్షమం, అభివృద్ధిలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను చేపట్టిందని, ఈ క్రమంలో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలన సందర్శించి కొనసాగుతున్న వంటశాల, ఇతర మరమ్మత్తు పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవిలో నీటి ఎద్దడిని నివారించేందుకు, ప్రతి నివాసానికి నిరంతరం త్రాగునీటిని అందించేందుకు పట్టణంలో అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణం, ఇతర పనులను మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పరిశీలించారు. అనంతరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారులందరూ యూరియా పంపిణీ, వసతి గృహాలు, విద్యాసంస్థలను తనిఖీలు నిర్వహించాలి,

**•కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను, యూరియా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ::**

**•(జిల్లా ఇంచార్జ్ కలెక్టర్) లెనిన్ వత్సల్ టోప్పో,**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 9





మహబూబాబాద్ జిల్లా
కురవి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని (18) మండలాలకు సంబంధించి ప్రత్యేక అధికారులు, వారి మండల పరిధిలో ఉన్నటువంటి కస్తూరిబా గాంధీ పాఠశాలలను, ( కేజీ బీవీ), యూరియా పంపిణీ కేంద్రాలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ తనిఖీ చేయాలని అన్నారు, అందులో భాగంగానే ఆయన కురవి మండల కేంద్రం, నేరెడ గ్రామంలో కేజీబీవీ పాఠశాలను సందర్శించారు, మెను ప్రకారం నాణ్యమైన భోజనాలు అందించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా చూసుకోవాలని అన్నారు. ఇతర ఆహార పథర్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాదాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరిక్షంచాలని జరిపించాలని విద్యార్థులను ఆత్మవిశ్వాసంతో చదువులో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. అలాగే మానసిక ఆరోగ్య, క్రీడలు, వ్యాయామం లాంటి తదితర అంశాలు పై కూడా విద్యార్థులకు నిత్య అవగాహన చేయాలని తెలిపినారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను విద్యార్థులతో పాటు, సిబ్బంది మొత్తం పాటించాలని, తాజా వేడి వేడి ఆహారం అందించాలని అన్నారు.

జిల్లాలో యూరియా నిల్వలు సరిపడా ఉన్నాయని, ఆందోళన అవసరం లేదని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. శుక్రవారం ఆయన కురవి మండలంలోని సందర్శించి పరిశీలించారు.భయాందోళనతో అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, అవసరం మేరకే రైతులు వినియోగించుకోవాలని సూచించారు. యూరియా అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట స్థానిక ఎంపీడీవో వీరబాబు సంబంధిత సిబ్బంది ఉన్నారు.

మహబూబాబాద్ మండల ప్రత్యేక అధికారి జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, శనిగపురం యూరియా పంపిణీ కేంద్రం, కేజీబీవీ, నెల్లికుదురు మండలం ప్రత్యేక అధికారి జి. మరియాన్న,బయ్యారం మండలం ప్రత్యేక అధికారి అజ్మీర శ్రీనివాసరావు, యూరియా పంపిణీ, కేజీబీవీ పాఠశాల సందర్శించారు,

## ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల నందు జాబ్ మేళా విజయవంతం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 9



మహబూబాబాద్ జిల్లా
నెల్లికుదురు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ భూక్యా స్రవంతి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా కి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, ఎస్ఐ రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాబ్ మేళాకే విచ్చేసిన విద్యార్థినీ విద్యార్థులు యువకులు గృహిణిలు ఈ ఉద్యోగ సద్వినియోగం చేసుకోవాలి. ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ అనేది భారత దేశంలోని అన్ని రాష్ట్రాలలో విస్తరించింది. వారి దగ్గర వివిధ రకములైన ఉపాధి శిక్షణలు ఉన్నాయి కాబట్టి నేర్చుకొని ఉద్యోగాలు చేస్తూ మంచి స్థాయిలో ఉండాలి అని ప్రిన్సిపాల్ అన్నారు.

జిల్లా కోఆర్డినేటర్ భూక్యా స్రవంతి మాట్లాడుతూ మా ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం. కార్ మెకానిక్, షోరూమ్ హెూస్టు, ఫుడ్ ప్రొడక్షన్, కంప్యూటర్ డేటా ఎంట్రీ వంటి ఉద్యోగ అవకాశాల కోసం ఉన్న ఈ అవకాశాన్ని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి. ఈ కోర్సు వివరాలు రెండు నెలలు శిక్షణ పూర్తి చేసిన అనంతరం ఉద్యోగ అవకాశాలు 100% చూపిస్తున్నాం. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు 200 మంది విద్యార్థిని విద్యార్థులు జాబ్ మేళాలో పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాలో వృత్తి విద్యా కోర్స్ నందు ఉద్యోగ అవకాశాల వేదికలో షాద్నగర్ సెంటర్ శిక్షణ నిపుణులు భాను ప్రకాష్, సామాజిక మాధ్యమాల కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

# రహదారి పై స్పీడ్ బ్రేకర్ లు నిర్మించాలి,

**•ప్రమాదకరంగా మారిన శెట్టిపల్లి పోచమ్మ గుడి దగ్గరి జైపూర్,శెట్టిపల్లి,టేకుమట్ల రోడ్లు కలిసే రహదారి**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్

జనవరి 9:



మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని జైపూర్ నుండి శెట్టిపల్లి వెళ్ళే పోచమ్మ గుడి దగ్గర గల మూల మలుపు ప్రమాదకరంగా మారింది.టేకుమట్ల నుండి శెట్టిపల్లి పోయే రహదారి,జైపూర్ వెళ్ళే దారి తీన్ రాస్తా కలిసే దగ్గర అతివేగంతో వాహనాలు దూసుకుపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని,జాతీయ రహదారి కోసం మట్టి లారీలు , వేలాల లోని ఇసుక క్వారీ నుండి వచ్చే ఇసుక లారీలు,ఆర్టిసి బస్సులు ఈ దారిగుండ నిత్యం ప్రయాణిస్తుంటాయని, వీటి వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని,ఇదివరకే ఆ దారిలో చాలా ప్రమాదాలు జరిగాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మూడు దారుల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తే ప్రమాదాలు నివారించవచ్చని ప్రయాణికులు తెలిపారు.సంబంధిత అధికారులు ,స్థానిక నాయకులు స్పందించి వాహనాల అధిక వేగం నియంత్రణ కోసం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు, స్థానిక గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# సంక్రాంతి సెలవుల నేపథ్యంలో భీమారం కేజీబీవీ పాఠశాలలో అవగాహన కార్యక్రమం,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 9:



సంక్రాంతి సెలవుల సందర్భంగా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలనే ఉద్దేశంతో భీమారం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులతో భీమారం ఎస్.ఐ. శ్వేత , ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు సైబర్ మోసాలు, ఓటీపీ మోసాలు, ఏపీకే , ఫైళ్ల వల్ల కలిగే ప్రమాదాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం,పిల్లలపై వేధింపులు, ఆత్మహత్య ఆలోచనలు,అలాగే విద్య ప్రాధాన్యత వంటి తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా భీమారం ఎస్.ఐ.శ్వేత మాట్లాడుతూ, సోషల్ మీడియాలో వచ్చే తెలియని లింకులు లేదా ఏపీకే ఫైళ్లను డౌన్‌లోడ్ చేయవద్దని,ఎవరికీ ఓటీపీ వివరాలు ఇవ్వకూడదని సూచించారు.సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. సోషల్ మీడియాను బాధ్యతతో వినియోగించాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు వెంటనే తెలియజేయాలని సూచించారు.అలాగే విద్యార్థులు జీవితంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఆత్మహత్య వంటి ఆలోచనలు చేయకుండా ధైర్యంగా ముందుకు సాగాలని,విద్యే భవిష్యత్తుకు పునాది అని వివరించారు.

# మంచిర్యాల జిల్లాలో 20 మంది కారుణ్య నియామకాలు,





**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 9, 2026: మంచిర్యాల జిల్లాలో 20 మంది యువతను కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగాలలో నియమించడం జరిగిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ తో కలిసి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వహిస్తూ ఆకస్మాత్తుగా మరణించిన వారి కుటుంబ పోషణ నిమిత్తం ఆయా కుటుంబ సభ్యులలో ఒకరికి కారుణ్య నియామకం క్రింద ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుందని, ఈ క్రమంలో 20 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# దివ్యభద్రాద్రిలోఆదివారం గోదావరి హారతి అధిక సంఖ్యలో పాల్గొని తరించండి.

జన సముద్రం న్యూస్ జనవరి 9 టెంపుల్ టౌన్ భద్రాచలం.

దివ్య క్షత్రం భద్రాచలం పుణ్య స్నాన ఘట్టాల వద్ద 11వ తేదీ ఆదివారం సాయంత్రం5.00 గంటల నుండి 6 గం.30 నిమిషముల వరకు పవిత్ర పుణ్య గోదావరి నదీహారతి జరుగుతున్నది. అధిక సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొని, రామానుగ్రహంతో
గోదావరి మాత శుభాశీస్సులు పొందగలరు. పంచభూతాలలోని అత్యంత ప్రాధాన్య మైన దైన మంచినీరు అత్యవసరమైనదిగా గుర్తించి నీటిని ఆరాధించాల్సిన అవసరం ప్రజలపై ఉన్నది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ గారి చొరవతో ప్రతి వారం నిర్వహిస్తున్న గోదావరి హారతి భద్రాచలం గోదావరి స్నాన ఘట్టాల వద్ద ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతోందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ మహత్కార్యంలో అధిక సంఖ్యలో భక్తులుపాల్గొని జయప్రదం చేయగలరు.

# భారత రాష్ట్ర సమితి- బి ఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా...





**•ఎన్నిరోజులైన అగ్రవర్ణాల పార్టీలో మనం కూలీలమే..**

**•తీన్మార్ మల్లన్న నేతృత్వంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో చేరతా...**

**•బీకు నాయక్**

**•మాజీ జడ్పీ ఛైర్మన్ యాదాద్రి భువనగిరి జిల్లా**

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా::

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మాజీ వాయిస్ జడ్పీ చైర్మన్
బీకు నాయక్
మాజీ జడ్పీ చైర్మన్ యాదాద్రి భువనగిరి జిల్లా
భువనగిరి పట్టణంలోని ఎస్వీ హెూటల్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ గత సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ విధేయులుగా పని చేస్తూ పార్టీ ఆదేశాల మేరకు పని చేస్తూ క్రమశిక్షణ గల కార్యకర్తగా నాకు గుర్తించి టిఆర్ఎస్ పార్టీ జడ్పీ వైస్ చైర్మన్ గా విధులు నిర్వహించారు.

టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ గా మారిన తర్వాత తరుణంలో కెసిఆర్ నాయకత్వంలో పార్టీకి సేవలందించాను జిల్లాలోని పెద్ద నాయకులు గుర్తింపు లేనందున తనకు సముచిత స్థానంతో భారత రాష్ట్ర సమితి- బి ఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నా.

బి ఆర్ఎస్ కు చెందిన నాయకులు నన్ను ఘోరంగా అవమానించారు.

బి ఆర్ఎస్ పార్టీ కి 18సంవత్సరాలు సేవ చేసాను.

బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణా రెడ్డి కనీస మర్యాద ఇవ్వలేదు/పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించలేదు.

మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి నేను గిరిజన బిడ్డను కనుకే నన్ను అణిచివేశాడు.

ప్రోటోకాల్ ఆహ్వానం తో ముఖ్యమంత్రి పర్యటన లో ప్రెసిడెన్సియల్ సూట్ వద్ద నన్ను నువ్వెందుకు వచ్చావ్ వెళ్ళిపో అంటూ జగదీశ్వర్ రెడ్డి అన్నారు.

భరించలేని దుఃఖం తో అక్కడి నుండి వెళ్ళిపోయా..

రాజకీయ అవమానాలకు అవకాశం లేని బీసీ నినాద టిఆర్పి అనే పార్టీ ఉన్నది.

అగ్రకుల పార్టీ ల నుండి అందరూ బయటకు రావాలి. ఈ కార్యక్రమంలో. వాయిస్ ఎంపీపీ తుర్కపల్లి శ్రీనివాస్, పిఎసిఎల్ డైరెక్టర్ సిహెచ్ పాండు, చంద్రమౌళి కొమురయ్య శ్రీనివాస్ రాజయ్య, యాదగిరి యాదవ్ పోశెట్టి శ్రీనివాస్ శ్రీకాంత్ అశోక్ వెంకటేష్ సర్పంచ్ ధర్మారం మంగ్య మైనార్టీ సేల్ మాజీ అసద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి ,

•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్

జనవరి 9, 2026:





బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి, బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, బాలల సంక్షమ కమిషన్ చైర్మన్ మహమ్మద్ వహీద్ లతో కలిసి సంక్షమ శాఖల అధికారులు, పోలీసు, కార్మిక, విద్య, వైద్య-ఆరోగ్య, పౌర సంబంధాల శాఖల అధికారులతో ఆపరేషన్ స్మైల్ అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడి వారికి మంచి భవిష్యత్తును అందించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. బడి బయట పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలు, బాల కార్మికులను గుర్తించి పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. కార్మిక శాఖల అధికారులు బృంద సభ్యులతో కలిసి పరిశ్రమలు, దుకాణాలు, నిర్మాణ ప్రాంతాలు ఇతర ప్రదేశాలను సందర్శించి బాల కార్మికులను గుర్తించాలని తెలిపారు. 14 సం?లలోపు వయసు కలిగి బాల కార్మికులు పని చేస్తున్నట్లుగా గుర్తించినట్లయితే సంబంధిత సంస్థల యాజమాన్యంపై కేసులు నమోదు చేసి, బాధిత బాలలకు నష్టపరిహారం అందించాలని తెలిపారు. బాల్యవివాహాలను నిర్మూలించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లయితే తెలిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. గుర్తించబడిన బాల కార్మికులకు ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నట్లయితే వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ నెల 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు జిల్లాలో ఆపరేషన్ స్మైల్ నిర్వహించడం జరుగుతుందని, ఇటుక బట్టీలలో పనిచేసే వారి పిల్లలను పాఠశాలలో చేర్పించడం, అవసరమైన పుస్తకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా సంక్షమశాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి సిహెచ్. దుర్గాప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా మైనార్టీ సంక్షమ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, బాలల పరిరక్షణ కమిటీ అధికారి ఆనంద్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లును అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తాం

జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్



ఆమనగల్లు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూసలి సత్యం అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 6 వ వార్డులో టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా చేపట్టి సిసి రోడ్డు నిర్మాణం పనులను సోమవారం మున్సిపల్ కమిషనర్ ఎం శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ వాసులతో కలిసి గుర్రం కేశవులు, సత్యం పనులను ప్రారంభించారు. మున్సిపాలిటీలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి ల సహకారంతో ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధిలో ప్రగతి కాంతులు పెట్టిస్తామని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షమ కార్యక్రమాలు ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, ఉచిత విద్యుత్తు, మహిళా సంఘాలకు రుణాలు వంటి పథకాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని పేర్కొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని చెప్పారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కేశవులు, సత్యం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ నాయక్, పూసలి వెంకటేష్, శ్రీను, అబ్దుల్ అలీం, ఫరీద్, నాజర్, మహేష్, కుమార్ గౌడ్, నరేందర్, జంగయ్య, గణేష్, కిరణ్, వెంకటేష్, రమేష్, భాస్కర్ గౌడ్. ధనమ్మ. అనసూయ. నవనీత. కాలి సంధ్యారాణి, వెంకటమ్మ. తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు మరోసారి అడ్డుకున్న గిరిజన రైతులు.

జన సముద్రం పీ శ్రీనివాస్.



తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఓపెన్ మార్కెట్ ధర కేటాయించాలని రైతుల నుండి డిమాండ్ అప్పుడే మా భూములను గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు స్వచ్ఛందంగా ఇస్తామని అప్పటివరకు మాభూములను ఇచ్చే ప్రసక్తే లేదని రైతులు అధికారులకు ముఖాముఖిగా చెప్పడం జరిగింది.

తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న గ్రీన్ఫీల్డ్ రేడియల్ రోడ్ అడ్డగించిన గిరిజన పేద రైతులు మాకు న్యాయం చేసిన తర్వాతనే ఫీల్డ్ సర్వే చేపట్టాలని అధికారులను అడ్డగించిన రైతులు రైతులకు మద్దతుగా సంఘీభావం తెలియజేయడానికి విచ్చేసిన బీజేపీ రాష్ట్ర నాయకుడు మాజీ జడ్పిటిసి కండె హరి ప్రసాద్. మాట్లాడుతూ...

రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి. మాట్లాడుతూ గ్రీన్ఫీల్డ్ రేడియల్ రోడ్ ఫస్ట్ ప్లేస్ ఇచ్చిన రేటును దృష్టిలో పెట్టుకొని రెండో దిశ గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు కటాయించాలని వారితో డిమాండ్ చేయడం జరిగింది.

రైతులకు న్యాయం జరిగే విధంగా రేటును కేటాయిస్తే రైతులే వారి భూమిని స్వచ్ఛందంగా ఈయడానికి ముందుకు వస్తాం కానీ రైతులు గ్రీన్ పీల్ రోడ్ వ్యతిరేకం కాదు వారికి తగు న్యాయం జరుగుతే భూమి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు కానీ రైతులను బేబంతులకు గురిచేసి ఎంజాయ్మెంట్ సర్వే పేరుతో గందరగోళం సృష్టించి భూమి లాగాలని చూస్తే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించడం జరిగింది.

ఈ ప్రాంతంలో చేపడుతున్న రియల్ రోడ్ కి ప్రజలకు అర్థమయ్యేతుల్లో అధికారులు చెప్పి సర్వే చేపట్టాలని డీటీ విజయ్ కుమార్. మాట్లాడడం జరిగింది వారితో పాటు అసిస్టెంట్ కలెక్టర్. పాటు స్థానిక ఎమ్మార్వో.ఆర్ఐ సంపత్. వారితో మాట్లాడి రైతు సమస్యలను చెప్పడం జరిగింది.

ఈ ప్రాంతంలో జీవిస్తున్న గిరిజన పేద రైతులు మూడు పంటలు పండే భూముల పైన ఆధారపడి జీవిస్తున్నారు కనుక వాళ్లకు డిమాండ్ ముందుగాల ప్రకటించిన తర్వాతనే సర్వే చేపట్టాలి ప్రభుత్వం నుండి రావలసిన ఎన్ని రేషోలు ఇస్తున్నారో ప్రజలకు ?70 లక్షల ?80 లక్షల ముందుగా ప్రకటించిన తర్వాతనే సర్వే చేపట్టాలి కానీ గ్రామ సభను కూడా స్థానిక ప్రజలు బైకాట్ చేయడం జరిగింది.

సరే సరైన డిమాండు ప్రకటించిన తర్వాతనే సర్వే చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పాండు నాయక్, పత్యా నాయక్, బోడ్యి, రవిరాథోడ్, జయపాల్, మణిపాల్, రమేష్, శివరాం, గణేష్, నాగార్జున రెడ్డి,ఇంద్రారెడ్డి, లక్ష్మరెడ్డి,వినోద్ నాయక్, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి ఆశాభావం,

•సేవను గుర్తించాలని సీనియర్ నాయకుడు అభ్యర్థన,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్

జనవరి 9:



జైపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన వేముల రవిగౌడ్ కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి ఆశాభావం వ్యక్తం చేశారు.పార్టీకి చేసిన సేవను గుర్తించి మండల అధ్యక్షునిగా ఎన్నుకోవాలని మండల పరిధిలోని కాంగ్రెస్ శ్రేణులకు మీడియా మీడియా ద్వారా శుక్రవారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతం నుండి ఇప్పటివరకు కాక కుటుంబ అడుగుజాడలో నడుస్తూ, కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేశానని పేర్కొన్నారు. 2006 లో వార్డు మెంబర్ గా, పార్టీ గ్రామ అధ్యక్షునిగా, సేవలు నిర్వహించి జైపూర్ మండల బీసీ సెల్ అధ్యక్షునిగా పదవిని అవరోదించానని చెప్పారు. సొంత లాభం ఆశించకుండా వ్యక్తిగత ప్రయోజనాలను దూరం పెట్టి, పార్టీ కోసం తను చేసిన సేవలను గుర్తించాలని కోరారు. తన అభ్యర్థనను మన్నించాలని కార్మిక ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ ని ప్రత్యేకంగా వేడుకున్నాడు.

## తాగిన మత్తులో పోలీసు విధులకు ఆటంకం

•ఇద్దరు వ్యక్తుల అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

చింతపల్లి జనవరి 9 జనసముద్రంన్యూస్




డయల్100 విధులు నిర్వహిస్తున్న పోలీసులతో దురుసుగా ప్రవర్తించి, పోలీసు విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరు వ్యక్తులను చింతపల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 3వ తేదీన చింతపల్లి పరిధిలో డయల్ 100 విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందితో తాగిన మత్తులో వాగ్వాదానికి దిగుతూ విధులకు ఆటంకం కలిగించారు. ఈ ఘటనకు సంబంధించి దేవరకొండ మండలం రత్య తండకు చెందిన రమావత్ కోటయ్య, వద్యా గణేష్‌లపై కేసు నమోదు చేసి, శుక్రవారం అరెస్ట్ చేశారు. అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి మాట్లాడుతూ, పోలీసు విధులకు ఆటంకం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కోరారు.

## దివ్య క్షత్రం భద్రాద్రిలో ఆదివారం జరుగుతున్న పుణ్యగోదావరి నదీ హారతి లోఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొని జయప్రదం చేయండి.



జన సముద్రం న్యూస్ జనవరి 9 టెంపుల్ టౌన్ భద్రాచలం.

దివ్య క్షత్రం భద్రాచలం పుణ్య స్నాన ఘట్టాల వద్ద 11వ తేదీ ఆదివారం సాయంత్రం5.00 గంటల నుండి 6 గం.30 నిమిషముల వరకు పవిత్ర పుణ్య గోదావరి నదీహారతి జరుగుతున్నది.అధిక సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొని, రామానుగ్రహంతో గోదావరి మాత శుభాశీస్సులు పొందగలరు. పంచభూతాలలోని అత్యంత ప్రాధాన్య మైన దైన మంచినీరు అత్యవసరమైనదిగా గుర్తించి నీటిని ఆరాధించాల్సిన అవసరం ప్రజలపై ఉన్నది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ గారి చొరవతో ప్రతి వారం నిర్వహిస్తున్న



గోదావరి హారతి భద్రాచలం గోదావరి స్నాన ఘట్టాల వద్ద ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతోందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ మహత్కార్యంలో అధిక సంఖ్యలో భక్తులుపాల్గొని జయప్రదం చేయగలరు.

## ప్రముఖ పాస్టర్ పిన్నింటి స్టాన్లీ కి “సేవారత్న”పురస్కారం :



జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

నాంపల్లి లోని ఎన్ టీ ఆర్ తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో సామాజికంగా దైవికంగా మరియు వివిధ రంగాలలో 20 సంవత్సరాలకు పైగా విశేష కృషి చేస్తున్నందులకు గాను ప్రముఖ పాస్టర్ పిన్నింటి స్టాన్లీ ని 2026 వ సంవత్సరానికి గాను



త్రోన్ ఆఫ్ గ్రేస్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ బిషప్ డా×× చింత డేవిడ్ జాన్ గారుచైర్మన్ బిషప్ డా హనోక్ ప్రభాకర్ రెడ్డి విశ్వవాణి స్టేట్ కోఆర్డినేటర్ రెవరెండ్ డా రగుయేల్ రాబర్ట్ మోస్ట్ రెవరెండ్ భాస్కర్ రెడ్డి డీన్ డా జాన్ నెల్సన్ జనరల్ సెక్రటరీ డా రాజారత్నం “సేవా రత్న “ పురస్కారంతో సత్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పిన్నింటి సరోజనా రెడ్డి వివిధ సేవా రంగాలలో నిష్ణాతులు తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లి హనుమంతరావు పుట్టినరోజు సందర్భంగా దుప్పట్ల పంపిణీ..

•ప్రజాక్షమం కోసం నిరంతరం శ్రమించే ప్రజాశ్రేయోభిలాషి మైనంపల్లి : పిట్టల నాగరాజ్

మల్కాజిగిరి 09 జనవరి, జనసముద్రం న్యూస్..

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, ప్రజాక్షమం కోసం నిరంతరం శ్రమించే ప్రజాశ్రేయోభిలాషి మైనంపల్లి హనుమంతరావు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిట్టల నాగరాజు అన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

పుట్టినరోజు వేడుకల్లో భాగంగా గురువారం అర్ధరాత్రి సికింద్రాబాద్‌లో చల్లని చలిలో ఒణుకుతూ సాయం కోసం ఎదురుచూస్తున్న నిరుపేద నిరాశ్రయులకు 160 దుప్పట్లును పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడుతూ మైనంపల్లి హనుమంతరావు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని, రానున్న రోజుల్లో ఆయనకు మంత్రి హోదా కలగాలని, కాలం ఆయనకు అనుకూలంగా ఉండాలని ఆకాంక్షంచారు. అందరూ బాగుండాలి, అందులో



నేనుండాలి అనే సంకల్పంతో మైనంపల్లి హనుమంతరావు అడుగుజాడల్లో నడుస్తామని , ప్రజలకు అందుబాటులో ఉంటామని పిట్టల నాగరాజు తెలిపారు.

## తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్ట్రీలు ఉద్యోగుల సంఘం, జిల్లా శాఖ 2006 టేబుల్ క్యాలెండర్ గోడపత్రిక ఆవిష్కరణ....



•జెడ్పి సీఈవో ఎన్ శోభారాణి

జన సముద్రం న్యూస్; యాదాద్రి భువనగిరి జిల్లా:

తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్ట్రీలు ఉద్యోగుల సంఘం, జిల్లా శాఖ యాదాద్రి భువనగిరి, 2026 సంవత్సరం టేబుల్ క్యాలెండర్ మరియు గోడ పత్రిక ఆవిష్కరించిన ఎన్.శోభారాణి ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్ యాదాద్రి భువనగిరి మరియు ఏపాల సత్యనారాయణ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు గార్లు... ఈ కార్యక్రమంలో శ్రీ టి.నాగిరెడ్డి డిఆర్డిఓ, శ్రీ హర్షవర్ధన్ రెడ్డి ఉప కార్యనిర్వాహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, యాదాద్రి భువనగిరి, పి.శ్రీకాంత్ రెడ్డి జిల్లా అధ్యక్షులు, ఏ. హరి శివకుమార్ జిల్లా ప్రధాన



కార్యదర్శి, కే. రమేష్ రెడ్డి జిల్లా ట్రేజరర్, చంద్రమౌళి జిల్లా గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వరుసగా జి. జ్ఞాన ప్రకాష్ రెడ్డి, పి.రమేష్, ఆర్. ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ ఇలియాస్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు పర్యవేక్షకులు వరుసగా ఇన్నారెడ్డి, హరిత దేవి, సుధాకర చారి వివిధ మండలాల నుంచి వచ్చిన మినిస్టీరియల్ ఉద్యోగులు, నాలుగో తరగతి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్. శోభారాణి ముఖ్య కార్యనిర్వాహణ అధికారి మాట్లాడుతూ అందరూ ఉద్యోగులు సమిష్టిగా కృషిచేసి గ్రామపంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు.

## విద్యార్థుల సమగ్ర ప్రతిభకు వేదికగా జాస్ టాలెంటో ఫియెస్టా 2026 ప్రతిభా ప్రదర్శన ...

**భువనగిరి యాదాద్రి జిల్లా జన సముద్రం న్యూస్:**
భువనగిరిలో ఘనంగా నిర్వహణ
ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో నడుస్తున్న బాచ్‌పాన్ స్కూల్, అకాడెమిక్ హైట్స్ స్కూల్ మరియు హ్యాపీ మెడోస్ స్కూల్ సంయుక్తంగా నిర్వహించిన జాస్ టాలెంటో ఫియెస్టా 2026" ప్రతిభా ప్రదర్శన కార్యక్రమం జనవరి 8వ మరియు 9వ తేదీలలో భువనగిరిలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమం నర్సరీ నుండి 10వ తరగతి వరకు ప్రతి విద్యార్థికి తనలోని ప్రత్యేక ప్రతిభను ప్రదర్శించుకునే ఒక స్వేచ్ఛాయుత వేదికగా రూపొందించబడింది. విద్యార్థులు ఈ కార్యక్రమంలో తమ సంవాద నైపుణ్యాలు, అకాడెమిక్ పరిజ్ఞానం, సృజనాత్మకత, గణిత మరియు తార్కిక ఆలోచనా శక్తి, ప్రజెంటేషన్ స్కిల్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, డ్రాయింగ్ అండ్ పెయింటింగ్, నృత్యం మరియు సంగీతం, సైన్స్ ఎక్స్‌పెరిమెంట్స్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ తయారీ, నాటక ప్రదర్శనలు, తెలుగుఉహిందీఉఇంగ్లీష్ భాషా నైపుణ్యాలు, జనరల్ నాలెడ్జ్, కోడింగ్ మరియు టెక్నికల్ స్కిల్స్ వంటి విభిన్న అంశాలలో తమ ప్రతిభను చాటుకున్నారు.





ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ , జిల్లా విద్యాశాఖ అధికారి ( డిఇఓ), మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ), ప్రముఖ విద్యావేత్త శ్రీమతి అంజలి గుప్తా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు.
ఈ సందర్భంగా మాట్లాడిన ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్‌పర్సన్ జయలక్ష్మి తీగల మాట్లాడుతూ ,
విద్యార్థులను కేవలం పాఠ్యాంశాలలోనే కాకుండా అన్ని కోణాలలో సమగ్రంగా అభివృద్ధి చెందేలా తీర్చిదిద్దడమే తమ సంస్థల ప్రధాన లక్ష్యమని తెలిపారు. అందుకే ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు కోడింగ్, సైబర్ సెక్యూరిటీ, ఫైనాన్స్, ఎంట్రప్రెన్యూర్‌షిప్ వంటి ఆధునిక నైపుణ్యాలలో శిక్షణ ఇస్తున్నామని, అలాగే గణిత సామర్థ్యాన్ని పెంపొందించేందుకు అబాకస్, వేదిక్ మ్యాథ్స్, బేసిక్ మ్యాథ్స్ శిక్షణను అందిస్తున్నామని తెలిపారు.
పోటీ ప్రపంచానికి విద్యార్థులు సిద్ధంగా ఉండేందుకు మ్యాథ్స్ మరియు సైన్స్ ఫౌండేషన్ కోర్సులు, భద్రత కోసం కరాటే శిక్షణ, ఆరోగ్యానికి క్రీడలు, మానసిక ఉల్లాసం మరియు సృజనాత్మకత కోసం నృత్యం, సంగీతం వంటి కార్యక్రమాలను కూడా భాగంగా నిర్వహిస్తున్నామని వివరించారు.
ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొని జాస్ టాలెంటో ఫియెస్టాను విజయవంతం చేశారు. ఈ ఉత్సవం ప్రతి పిల్లవాడు ప్రత్యేకమైనవాడే అన్న భావనను సమాజానికి చాటిన ఒక విద్యా ఉత్సవంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నింబధనల ప్రకారం వెనువెంటనే బిల్లు లు చెల్లించాలి..

**•గృహ నిర్మాణ శాఖ అధికారులకు ఎమ్మెల్యే మురళీ ఆదేశాలు..**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 9**
మహబూబాబాద్ నియోజకవర్గం లో ఒక్క లబ్ధిదారుడిని ఇబ్బంది పెట్టిన చర్యలు తప్పవు..
పేదోడి చిరకాల కోరిక సొంతింటి కళ .దీనికై రేవంత్ సర్కార్ అర్హులకు ఇందిరమ్మ ఇల్లు పథకం ను పారదర్శకంగా అమలు చేస్తుందని ఎమ్మెల్యే మురళీ నాయక్ అన్నారు. జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఎంపీడీఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..



ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం వెనువెంటనే బిల్లులు చెల్లించాలని ఎమ్మెల్యే మురళీ నాయక్ గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. బిల్లుల చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు.
లబ్ధిదారులను అనవసరంగా ఇబ్బంది పెట్టే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఎమ్మెల్యే మురళీ నాయక్ హెచ్చరించారు. ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు న్యాయం జరగాలని, ఫైళ్లను పెండింగ్‌లో పెట్టకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు తెలిపారు.
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి అయ్యేలా పర్యవేక్షణ పెంచాలని, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షమ పథకాలు పేదలకు పూర్తిస్థాయిలో చేరాలంటే అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే మురళీ నాయక్ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో హౌసింగ్ పీడీ,హౌసింగ్ డి,ఈ,హౌసింగ్ ఏఈలు,నియోజక వర్గ ఎంపిడిఓ లు, ఎంపీ వోలు పాల్గొన్నారు...

## మహబూబాబాద్ పట్టణంలో ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై

**•డ్రైవర్లకు హెల్మెట్ వాడకం పై అవగాహన కార్యక్రమం**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 9 మహబూబాబాద్ జిల్లా**
రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలో ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ డ జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ వాహన డ్రైవర్లకు హెల్మెట్ వాడకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు
ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా



పాటించవలసిన అంశాలు, సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై అందరికీ అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత



మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు...
ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి షాలినీ షకేలీ అన్నారు.. ఈ కార్యక్రమములో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సాయి చరణ్, వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ ఐ అరుణ్ నిర్వహించరు

## భక్త రామదాసు గారి393 జయంతి వాగ్గేయ కారోత్సవాల కరపత్రాన్ని విడుదలచేసిన దేవస్థానంఈవో శ్రీ దామోదర్ రావు.

**జన సముద్రం న్యూస్ జనవరి 9 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**
జనవరి 23 నుండి 27 వరకు భక్త రామదాసు గారి జయంతి ఉత్సవాల సందర్భంగా వాగ్గేయకారోత్సవాలు ఘనంగా నిర్వహించబడతాయని ఈ ఉత్సవాలకు కావలసిన ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం



కార్యనిర్వాహణాధికారి దామోదర్ రావు తెలిపారు.
ప్రముఖ సంగీత విధ్వాంసులు, వాగ్గేయకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని భక్తులు, సంగీత అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈవో కోరారు.
ఈకార్యక్రమంలో ఏఈవోలు శ్రీ శ్రావణ్ కుమార్, భవాని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.
భక్త రామదాసు గారి జయంతి ఉత్సవాలలో భక్త రామదాసు గారి వారసులు అందరూ పాల్గొనాలని భక్తులు కోరుతున్నారు.

## హైదరాబాద్- విజయవాడ హైవే.. మొదలైన సంక్రాంతి వాహనాల రద్దీ

చౌటుప్పల్ గ్రామీణం: విద్యా సంస్థలకు శనివారం నుంచి సంక్రాంతి సెలవులు రావడంతో ఇవాళ సాయంత్రం నుంచే హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మొదలైంది.



ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత వైభవంగా జరుపుకొనే 3 రోజుల పండుగకు ముందే పయనమవుతుండటంతో జాతీయ రహదారిపై వాహనాల సందడి నెలకొంది. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా జాతీయ రహదారిపై పోలీసులు పటిష్ఠ చర్యలు చేపడుతున్నారు. హైవేపై వెళ్లే వాహనాలకు అంతరాయం కలగకుండా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో నారాయణపురం రోడ్డును పోలీసులు మూసివేశారు. పంతంగి టోల్‌ప్లాజా వద్ద మొత్తం 16 టోల్ బూత్‌లు ఉండగా వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకొని పదింటిని విజయవాడ మార్గంలోనే తెరిచారు. ఫాస్టాగ్ విధానం అమలులో ఉండటంతో వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి. అదనపు టోల్ సిబ్బందిని నియమించారు. శని, ఆదివారాల్లో రద్దీ అధికంగా ఉండనుంది.

## గీతా విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఇందులో విద్యార్థినీ, విద్యార్థులు హరిదాసు, గోదాదేవి, సోదమ్మల వేషధారణలో వచ్చి అలరించారు. విద్యార్థినులు ముగ్గుల పోటీల్లో పాల్గొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ లింగారావు మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ మన సంస్కృతిలో ముఖ్యమైన



భాగం అని ప్రతి విద్యార్థి మన సంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతో సంబరాలు నిర్వహించామని చెప్పారు. అనంతరం ఏర్పాటు చేసిన భోగిమంటలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఆనంద రెడ్డి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. --

## దివ్యభద్రాద్రిలోఆదివారం జరుగుతున్నగోదావరి హారతిలోఅధిక సంఖ్య లో భక్తులు పాల్గొని జయప్రదం చేయండి.

**జన సముద్రం న్యూస్ జనవరి 9 టెంపుల్ టౌన్ భద్రాచలం.**
దివ్య క్షత్రం భద్రాచలం పుణ్య స్నాన ఘట్టాల వద్ద 11వ తేదీ ఆదివారం సాయంత్రం5.00 గంటల నుండి 6 గం.30 నిమిషముల వరకు పవిత్ర పుణ్య గోదావరి నదీహారతి జరుగుతున్నది. అధిక సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొని, రామానుగ్రహంతో గోదావరి మాత శుభాశీస్సులు పొందగలరు. పంచభూతాలలోని అత్యంత ప్రాధాన్య మైన దైన మంచినీరు అత్యవసరమైనదిగా గుర్తించి నీటిని ఆరాధించాల్సిన అవసరం ప్రజలపై ఉన్నది.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ గారి చొరవతో ప్రతి వారం నిర్వహిస్తున్న గోదావరి హారతి భద్రాచలం గోదావరి స్నాన ఘట్టాల వద్ద ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతోందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ మహత్కార్యంలో అధిక సంఖ్యలో భక్తులుపాల్గొని జయప్రదం చేయగలరు.

## గీతాంజలి గ్రూప్ ఆఫ్ హై స్కూల్ లో సంక్రాంతి సెలబ్రేషన్స్



**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 9**
మహబూబాబాద్ లో ఉన్న గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్లో సంక్రాంతి ఫ్రీ సెలబ్రేషన్స్ పండుగ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో పిల్లలు సాంప్రదాయిక వేషధారణలలో పాల్గొని, సంతోషంగా మైమరించారు. ఉపాధ్యాయులు పండుగ ప్రాముఖ్యతను వివరించి, సంక్రాంతి పండుగం యొక్క విలువను



తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, మరియు వివిధ కళా ప్రదర్శనలు జరిగాయి. ఉపాధ్యాయులందరూ పాల్గొని, విద్యార్థులను ప్రోత్సహించారు. గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్డైరెక్టర్ కోన కంచి రామకృష్ణ మమతా ప్రిన్సిపల్ ప్రియాంక సర్కార్ మరియు మొత్తం సిబ్బంది కుటుంబ సమేతంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సంపూర్ణ సురక్ష కేంద్రం ( ఎస్ ఎస్ కె)ఆధ్వర్యం లో మెగా హెల్త్ క్యాంప్ ...





**జన సముద్రం న్యూస్ యదాద్రి భువనగిరి జిల్లా**
భువనగిరి పట్టణంలో రాయగిరి గ్రామ పంచాయతీ ఆవరణలో సంపూర్ణ సురక్ష కేద్రం ఆధ్వర్యం లో మెగా హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్యాంప్ లో బీపీ,షుగర్, హెచ్ఐవి,సిఫిలిస్,హెపటైటిస్ బి, సి,మరియు రక్త పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా మున్సిపల్ కమీషనర్ రాంగోపాల్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున ఇలాంటి క్యాంప్ లను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ప్రజలకు తెలియచేశారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ప్రభావం వలన ఊపిరితిత్తుల సమస్యలు బాగా వస్తుండడం వలన టీబీ పరీక్షలు ప్రతి ఒకరు చేయించుకోవాలని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ తెలియజేశారు. సిపిఎం సంజీవ మాట్లాడుతూ ఎస్ ఎస్ కే నిర్వహించే క్యాంపులలో పరీక్షలే కాకుండా వెంటనే ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని మందులను కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఐఎస్ సంపత్ అయ్యా మాట్లాడుతూ పి ఈ పి, వీఆర్ఈపి, గురించి అవగాహన కనిపించారు. మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యామిని పరీక్షలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేష్ రెడ్డి,ఎస్ ఎస్ కే మేనేజర్ రమనేశ్వరి, ఎం ల్ హెచ్ పి డాక్టర్ కొండ మురళి, ఆయుష్మాన్ డాక్టర్ కవిత, డిస్టిక్ కో ఆర్డినేటర్ ఎం సైదులు, చంద్రమౌళి, ముత్యాలు, సూపర్వైజర్ విజయ, టీబి సూపర్వైజర్ శాంతి, నటేష్, ఎల్ డబ్ల్యూ ఎస్ సూపర్వైజర్ .బాలజ్యోతి, ఎస్ ఎస్ కె సోనియా, కే వాణి, మరియు ఏఎన్ఎంలు, ఆశ ఏఎన్ఎం లు, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## స్ప్రింగ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పాఠశాలకు అల్మారా అందజేత






**ఎల్కతుర్తి జనవరి 09 (జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం పోచంపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్ప్రింగ్ వెల్ఫేర్ సొసైటీ, హనుమకొండ ఆధ్వర్యంలో ఇనాగరేషన్ ఫంక్షన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండలంలో అత్యధిక విద్యార్థి బలం కలిగిన ఎంపీపీఎస్ ఎల్కతుర్తి బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలకు ప్రోత్సాహకంగా అల్మారాను అందజేశారు. ఈ అల్మారాను హనుమకొండ రిటైర్డ్ జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి అందించారు. స్ప్రింగ్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు బి. రాధ (రిటైర్డ్ పీజీహెచ్ఎం), జనరల్ సెక్రటరీ అబ్దుల్ అలీ మహమ్మద్, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్. సుమిత్రాదేవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. ఉప్పలయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
అల్మారాను సొసైటీ ప్రతినిధుల నుంచి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం గర్వకారణమని సొసైటీ సభ్యులు తెలిపారు. పాఠశాల సిబ్బంది ఈ సహాయానికి స్ప్రింగ్ వెల్ఫేర్ సొసైటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## సైబర్ నేరాలు, అశ్లీల కంటెంట్.. పోలీసుల అదుపులో 34 మంది

హైదరాబాద్: తెలంగాణలో సైబర్ నేరగాళ్ల ఆట కట్టించేందుకు రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో భారీ ఆపరేషన్ నిర్వహించింది. రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో నిర్వహించిన ఈ దాడుల్లో 34 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందులో చిన్నారుల అశ్లీల కంటెంట్‌ను వ్యాప్తి చేస్తున్న వారితో పాటు, కోట్ల రూపాయల సైబర్ దోపిడీకి సహకరిస్తున్న మ్యూల్ అకౌంట్ హోల్డర్లు ఉన్నారు.
నిందితుల వేధింపులకు గురైన వారిలో 90 శాతం మంది 4 ఏళ్ల నుంచి 14 ఏళ్ల మధ్య వయసున్న బాలికలే ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. చిన్నారుల అశ్లీల కంటెంట్ స్టోర్ చేయడంతో పాటు వాటిని ప్రసారం చేస్తున్న 24 మంది పాత నేరస్థులను 18 ప్రత్యేక బృందాలు గాలించి పట్టుకున్నారు. 4 ఏళ్ల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడుతున్న నిందితుడిని సైతం అదుపులోకి తీసుకున్నారు. నీటిపారుదలశాఖలో

## మదనపల్లిలో అమానుషఘటన
## పురిటి బిడ్డను పారేసి వెళ్లిన కసాయి తల్లి..



జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 9:-
అన్నమయ్య జిల్లా మదనపల్లి బాలాజీ నగర్ లో శుక్రవారం అమానుష ఘటన ఉదయం వెలుగు చూసింది. తీవ్ర కలకలం రేపుతున్న ఘటనపై పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అప్పుడే పుట్టిన పురిటి బిడ్డను ఓ కసాయి తల్లి పారేసి పేగు బంధాన్ని తెంచుకుని వెళ్లింది. బాహ్య ప్రపంచంలోకి వచ్చి రాకనే ఆ బిడ్డ తనకేంటి ఇంత ఖర్మ వచ్చిందని గుక్క పెట్టి ఆపకుండా ఏడుస్తున్న బిడ్డను స్థానికులు గుర్తించారు. వెంటనే టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. స్పందించిన విధుల్లో ఉన్న కానిస్టేబుల్ మధుకర్ వెళ్లి.. పేగు కూడా ఊడని ఆ పసి కందును ఎత్తుకుని చుట్టు పక్కల విచారించారు. ఆ బిడ్డను వదిలి వెళ్లిన ఆ కసాయి తల్లి ఎవరన్నది తెలియ రాలేదు. రాత్రంతా బిడ్డ చలికి విలవిస్తుంటే చూడలేక స్థానికంగా ఉన్న ఓ మహిళ మనసు చలించింది. కానిస్టేబుల్ ను అడిగి ఐసిడిఎస్ అధికారులు వచ్చే వరకు ఆ బిడ్డను తన వద్దనే ఉంచు కుంటానని అక్కున చేర్చుకుంది. తరవాత బిడ్డను మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రి కి తరలించారు.

## టీడీపీ సీనియర్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం జనవరి 9 జనసముద్రం ప్రతినిధి సురేష్ :
బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యనమదల వెంకరావు తీవ్ర అస్వస్థతకు గురై అనారోగ్యం పాలయ్యారు.
ఈ విషయం తెలుసుకున్న గన్నవరం ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు గురువారం మల్లవల్లిలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. వెంకరావు ఆరోగ్య పరిస్థితిని ఆయన కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.
పార్టీ కోసం ఎంతో కాలంగా సేవలందిస్తున్న సీనియర్ నాయకులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఏ అవసరం వచ్చినా తన వంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. బాపులపాడు మండల టీడీపీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, మల్లవల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు అక్కినేని ధర్మారావుతో పాటు నాయకులు అక్కినేని కృష్ణాజీ, పుట్టా సురేష్, మువ్వా వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో అభివృద్ధి పదం



జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (మైలవరం) జనవరి 9:
ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ . ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో మైలవరం దూసుకుపోతున్న తరుణంలో సచివాలయం -3 వద్ద నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను తెలుగుదేశం పార్టీ నాయకులు పర్యవేక్షించారు....లిఈ కార్యక్రమం తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్, హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ జల్లి కృష్ణ, మైనార్టీ నాయకులు షేక్ బాజీ, షేక్ సుభాని, సీనియర్ నాయకులు తాళ్లూరి శేషగిరి, కోసూరి అంజి, యడ్లపల్లి గోవిందరాజు, తెలుగు యువత సుదీప్, జీనత్, తదితరులు పాల్గొన్నారు...

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పరామర్శ



జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (మైలవరం )జనవరి 9:
మృతుల కుటుంబాలను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ శుక్రవారం పరామర్శించారు.
కొండపల్లి మున్సిపాలిటీకి చెందిన టీడీపీ కుటుంబ సభ్యులు పాలపర్తి నాగేశ్వరరావు కుమార్తె నాగభవాని అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆమె సంస్మరణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ నాగభవాని చిత్రపటం వద్ద పుష్పములు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.
ఆమె తల్లిదండ్రులను పరామర్శించి, ఆమె అనారోగ్య పరిస్థితిపై వాకబు చేసి మృతికి గల కారణాలు తెలుసుకున్నారు. చిన్న వయసులోనే నాగభవానీ మృతిచెందడం పట్ల చలించిపోయారు. శోకసంద్రంలో ఉన్న ఆమె తల్లిదండ్రులను ఓదార్చారు. ఇదిలా ఉండగా కొండపల్లి ఏబీఎం పేటలో అటవీశాఖ గార్డు సిరావూరు సుధాకర్ మాతృమూర్తి గ్రేస్ విమల మృతిచెందగా ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మలమడక లో స్క్రబ్ టైపస్ క్రిమి పై జరిగిన అవగాహన కార్యక్రమం








జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 9 ;
పల్నాడు జిల్లా మాచర్ల మండలంలోని అమ్మాని జమ్మలమడక గ్రామంలో మాచర్ల మలేరియా సబ్ యూనిట్ హెల్త్ అసిస్టెంట్ డి. మురళీధర్ స్క్రబ్ టైపస్ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫ్రైడే అండ్ డ్రైడే భాగంగా దోమల ద్వారా వ్యాధులు గురించి అవగాహన కల్పించడం జరిగింది. స్క్రబ్ టైపాస్ అనే క్రిమి పొలాల్లో ఉంటుంది. ఇది నల్లి ఆకారంలో ఉంటుంది. ఇది కుట్టడం వలన ఈ వ్యాధి వస్తుంది, కావున పొలాల్లో పనిచేసే రైతులు, రైతు కూలీలు నిండుగా బట్టలు ధరించాలని, ఈ క్రిమి కనపడిన వెంటనే జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇది కుట్టినప్పుడు జ్వరం, తలనొప్పి వస్తుందని, వెంటనే హాస్పిటల్ కి వెళ్ళాలని, అశ్రద్ధ చేయవద్దని సూచించారు. దీనివల్ల భయపడాల్సిన పనిలేదని దీనికి సంబంధించిన మందులు అన్ని ఉన్నాయని తెలియజేశారు. పొలం నుండి వచ్చిన తర్వాత బట్టలను బయట దులుపుకొని బయటే ఉంచాలని, ఇంటిలోకి తీసుకురావద్దని సూచించారు.
ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ స్వరూపారాణి, ఏఎన్ఎం రాణి, ఆశా వర్కర్ తిరుపతమ్మ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పట్టణంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించండి: కమీషనర్ ప్రమీల



జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 9:-
అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి మున్సిపాలిటీలో పారిశుధ్య సమస్య తలెత్తకుండా చూసే బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని మునిసిపల్ కమిషనర్ ప్రమీల తెలిపారు.
శుక్రవారం పట్టణంలోని ముజీబ్ నగర్ తదితర ప్రాంతాలను మునిసిపల్, సచివాలయ సిబ్బందితో కలసి డ్రైన్లు, పారిశుద్య పనులను పరిశీలించారు. రోడ్లు, డ్రైన్లు, పారిశుధ్యంతో పాటు అక్కడి ప్రజలను ప్రజారోగ్య సమస్యలపై ఆరాతీశారు. ఎక్కడ గాని పారిశుద్ధ్య లోపం, మురికి నీరు రోడ్ల మీదికి రావడం వంటి సమస్యలు రాకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.

## గన్నవరం నారాయణ పాఠశాల లో ఘనంగా సంక్రాంతి సంబరాలు








గన్నవరం జనవరి 9 జనసముద్రం ప్రతినిధి సురేష్:
గన్నవరం విద్యానగర్ నారాయణ పాఠశాలలో శు క్రవారం ఘనంగా సంక్రాంతి సంబరాలు జరిగాయి విద్యార్థులకు తెలుగు సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.
పాఠశాల ఆవరణమంతా విద్యార్థులు వేసిన రంగురంగులముగ్గులతోగొబ్బెమ్మలతోకళకళలాడింది విద్యార్థులు అందరూ తెలుగువారి సంప్రదాయ దుస్తులతో మెరిసిపోతూ పండుగ వాతావరణం సృష్టించారు పండుగ వేడుకలో భాగంగా హరిదాసు కీర్తనలు,భోగిమంటలుప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ప్రదర్శించిన జానపద నృత్యాలు, సంక్రాంతి పాటలు అందరినీ అలరించాయి.
ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మస్తాన్ భాషా మాట్లాడుతూ నేటి తరానికి మన పండుగలు ఆచార సంప్రదాయాలు వాటి గొప్పతనాన్ని తెలియజేయడమే ముఖ్య ఉద్దేశమ అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మస్తాన్ భాషా, ఏజీఎం సత్తిరెడ్డి,ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపల్ అనూష,ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపల్ శిరీషఎకడమిక్ డీన్ నవీన, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు

- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.
- కొండపల్లి ప్రజదర్బారులో 241 అర్జీలు అందజేత.





జనసముద్రంన్యూస్ ప్రతినిధి:(మైలవరం )జనవరి 9:
కొండపల్లి మున్సిపాలిటీ ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కొండపల్లిలో శుక్రవారం ప్రజదర్బారు నిర్వహించారు.
ఈ సందర్భంగా ప్రజల నుంచి నేరుగా ఆర్జీలను స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. మొత్తం 241 మంది అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా ఇళ్లస్థలాలు, ఇళ్లపట్టాలను ఇవ్వాలని, రహదారులను అభివృద్ధి చేయాలని, కొండపల్లి మున్సిపాలిటీలో మార్కెట్ సెంటర్లో మరుగుదొడ్ల నిర్మాణం కొరకు, హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కొరకు, కొండపల్లి జిల్లా పరిషత్ బాలురు పాఠశాల అభివృద్ధి కొరకు, ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయుట గురించి, ఎన్టిటిపిఎస్ కాలుష్య నివారణ కొరకు, కిల్లా డ్డులో కమ్యూనిటీ హాల్ నిర్మాణం గురించి, పైపులైన్ల ఏర్పాటు నీటి కుళాయిలు, వీధిదీపాల ఏర్పాటు డ్రైనేజీ సమస్యలు పరిష్కారం కోసం, పోలీసు శాఖకు సంబంధించి ఇంకా పలు సమస్యల గురించి ప్రజలు వినతులు సమర్పించారు.ఆయా సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ వెంటనే పరిష్కారం అయ్యే వాటిని గుర్తించి వాటిని తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. కొన్ని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.
అభివృద్ధికి సంభందించి నిధుల సౌలభ్యతను బట్టి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.
**ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ** ప్రజదర్బారు నిర్వహణ ప్రజాస్వామ్య పాలనకు నిలువెత్తు నిదర్శనం అని అన్నారు.
మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా వారంలో ఒక రోజు ఒక్కో ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.
అధికారులు జవాబుదారీతనంతో వ్యవహరించి, అర్జీదారులకునాణ్యమైనపరిష్కారంచూపాలనిఅన్నారు ఒకవేళ వారి సమస్య పరిష్కారం కాకపోతే దానికి గలకారణాలు కూడా వారికి తెలియజేయాలని అన్నారు. ఇళ్లస్థలాలకు సంభందించి ఇప్పటికే కొండపల్లిమున్సిపాలిటీలోచాలామందికి ఇళ్లస్థలాలను పంపిణీ చేశామని, ఇంకా అర్హత కల వారు ఉంటే, సమగ్రంగా విచారించి,ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇదిలా ఉండగా సొసైటీ ఉద్యోగులు కూడా వారి సమస్యలను పరిష్కరించాలని, తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రం సమర్పించారు.
ఈకార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.


## మాచర్ల సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో జరిగిన సంక్రాంతి సంబరాలు



జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 9;
మాచర్ల పట్టణంలోని సాగర్ రోడ్డులో ఉన్న సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శుక్రవారం ఘనంగా సంక్రాంతి వేడుకలు జరిగాయి. స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు పల్లెటూరి వాతావరణంలో ఉండే విధంగా దుస్తులు ధరించి, ఆటపాటలతో సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. ముందుగా సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ తుమ్మ సుజాత భోగి మంటలను వెలిగించిన తరువాత విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు భోగి మంటల చుట్టూ నృత్యంతో సంతోషంగా సందడి చేశారు.
తరువాత పిల్లలు రంగురంగుల గాలి పతంగులను ఆకాశంలోకి ఎగరవేసి ఆనందంగా సంక్రాంతి సంబరాలలో మునిగిపోయారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ తుమ్మ సుజాత ముందుగా విద్యార్థినీ, విద్యార్థులను రేగి పండ్లు మరియు పూలతో ఆశీర్వదించారు.
తర్వాత తుమ్మ సుజాత మాట్లాడుతూ..
సంక్రాంతి పండుగ విశిష్టత సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించడంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణ పుణ్యకాలంలో పంటల కోత, ప్రకృతికి కృతజ్ఞతలు చెప్పడం, కుటుంబ సంబంధాలను బలోపేతం చేసుకోవడం, చెడును విడిచిపెట్టి మంచిని ఆహ్వానించడం, కొత్త శక్తితో ఉత్సాహంగా జీవించడం, దానధర్మాలు చేయడం, సంప్రదాయాలను పాటించడమే ప్రధానం అని, విద్యార్థులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో పాటు చదువులో కూడా ఉన్నత స్థానంలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ సిస్టర్ శ్వేత మరియు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు మరియు పిల్లలు పాల్గొన్నారు.

## బిగ్ హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ





జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జనవరి 09.:
ప్రభుత్వ ఉన్నత పాఠశాల విజయపురి సౌత్ నందు బిగ్ హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో నవంబరు డిసెంబరు నెలలకు సంబంధించిన దుస్తులను పాఠశాల ప్రాజెక్టు డైరెక్టర్ కోట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో 20 మంది విద్యార్థులకు పంపిణీ చేయడమైనది విద్యార్థులుఎంతోసంతోషంగాఆ దుస్తులను తీసుకొని చాంద్ పాషా కి కృతజ్ఞతలు తెలియజేశారు.
వారిలాగా మేము కూడా అభివృద్ధిలోకి వస్తామని విద్యార్థులు తెలియజేశారు . కోట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ వారు ఎక్కడో విదేశాలలో ఉండి కూడా మన విద్యార్థుల పట్ల ఎంతో ప్రేమతో ప్రతి నెల ఈ కార్యక్రమాలు చేస్తున్నందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు .
ఈ కార్యక్రమంలో సిహెచ్ విజయలక్ష్మి, పి రమేష్ బాబు, ఉమామహేశ్వరి, సాంబశివరావు, రామాంజనేయులు, శ్రీనివాసరావు, హనుమానాయక్ ,లావణ్య ,సరళ, వంశీ, సిసింద్రీ, జయలక్ష్మి, విజయ మరియు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణ విద్యాసంస్థలో కన్నుల పండుగగా సంక్రాంతి సంబరాలు





జనసముద్రంన్యూస్:అనపర్తి,కర్రిదుర్గారెడ్డి, జనవరి:09
తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గంలో రైతన్నల కోతల పండగగా పేరుగాంచిన సంక్రాంతి సంబరాలు నారాయణ విద్యాసంస్థలో ఏజీఎం షేక్ అలీషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. సంప్రదాయ సంస్కృతి, ఆచారాలను విద్యార్థులకు దగ్గర చేసే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన
ఈ కార్యక్రమం పండుగ వాతావరణంతో కళకళలాడింది.
ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగల ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి.ప్రిన్సిపాల్ నందకుమార్ విద్యార్థులకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించడంతో పాటు భోగి మంటలు వెలిగించి పండుగ శుభారంభం చేశారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, పాటలు కార్యక్రమానికి మరింత హుషారును నింపాయి.తల్లిదండ్రులు తమ పిల్లలకు భారతీయ సంప్రదాయాలు, పండుగల విశిష్టతలను నారాయణ విద్యాసంస్థఈవిధంగా తెలియజేయడంపై సంతోషం వ్యక్తం చేశారు.
పండుగల ద్వారా విలువలు, సంస్కృతి నేర్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఏవో ఆనంద్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ వెంకటరమణ, దివ్యశ్రీతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్ధవీడులో ప్రజా దర్బార్
## సమస్యల పరిష్కారమే లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం





**అర్ధవీడు జనవరి 8 (జనసముద్రం న్యూస్):**
అర్ధవీడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే ముతుముళ్ళ అశోక్ రెడ్డి పాల్గొని ప్రజల సమస్యలను నేరుగా వినిపించుకున్నారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు తమ సమస్యలు, ఇబ్బందులు, పెండింగ్ పనులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే ముతుముళ్ళ అశోక్ రెడ్డి, సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్న అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు కాగితాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో తక్షణమే పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఘాటైన ఆదేశాలు జారీ చేశారు.
ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో జాప్యం, అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.
అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందే బాధ్యత పూర్తిగా అధికారులదేనని స్పష్టం చేశారు.
ప్రజల విశ్వాసానికి భంగం కలగనివ్వబోమని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు.
ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు న్యాయం చేకూర్చే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# అయ్యవారిపల్లెలో గోకులం షెడ్డు నిర్మాణానికి భూమి పూజ



**అయ్యవారిపల్లి గ్రామంలో గోకులం షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి.**

**అర్ధవీడు జనవరి 8 (జనసముద్రం న్యూస్):**
అర్ధవీడు మండలం కొత్తూరు గ్రామం, అయ్యవారిపల్లి పంచాయతీలో గోకులంషెడ్డు నిర్మాణానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల. అశోక్ రెడ్డి భూమి పూజ చేశారు. అయ్యవారిపల్లెలో నివాసముంటున్న గుమ్మా రామలింగయ్య కు కూటమి ప్రభుత్వం పశువులు మరియు ఇతర ప్రయోజనాల కోసం గోకులం షెడ్డు ను మంజూరు చేశారు. లబ్ధిదారుడు రామలింగయ్య ఆహ్వాన మేరకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి హాజరై భూమి పూజ చేశారు.
ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# బెల్లంకొండ వారి పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మధుబాబు





**జనసముద్రంన్యూస్,మాచర్ల, జనవరి 9 ;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కళ్యాణ మండపంలో బెల్లంకొండ హరిబాబు కుమార్తె పుష్పాలంకరణ కార్యక్రమం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది.
ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పూడా) ఛైర్మన్ చిరుమామిళ్ళ మధుబాబు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# ఉత్తమ ప్రతిభ కనపరిచి విజేతలుగా తిరిగిరావాలి : విజయ్ గోగులమూడి



**కృష్ణాజిల్లా స్పోర్ట్స్ , జనవరి 08 జనసముద్రం ప్రతినిధి సురేష్:**
మహారాష్ట్రలోని సోలాపూర్‌లో జనవరి నెల 8 నుంచి 10 వరకు జరగనున్న సీనియర్ జాతీయ షూటింగ్ బాల్ పోటీలకు కృష్ణా జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారు. జిల్లా నుంచి పొన్నాడ హనీత్ నాగ్, పెరుగు శరన్ హేమంత్, సురేఖ ఊసల నెల్లూరు జిల్లా కావాలిపట్టణంలో డిసెంబర్25, 26 తేదీలలోజరిగిన 8వ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో ప్రతిభ చాటి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గోగులముడి తెలిపారు. విజయవాడ నుంచి బయలుదేరిన క్రీడాకారులను విజయ్ అభినందించి జాతీయ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి విజేతలుగా తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు.
ఈ అభినందన కార్యక్రమంలో పలువురు సీనియర్ క్రీడాకారులు పోకతోట సుమలత, గోగులమూడి సాయి, జె పుష్పక్ పాల్గొన్నారు.

# మాచర్ల పట్టణంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన..!





**జనసముద్రం న్యూస్‌పల్నాడు జిల్లా ప్రతినిధి జనవరి 09:**
పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు.
సాగర్ రోడ్డులో ఉన్న క్వారీ ప్రహరీ గోడ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో త్వరలో ప్రతిపాదించబోతున్న నూతన మున్సిపల్ కాంప్లెక్స్ స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు.
అనంతరం దేవలమ్మ చెరువును పరిశీలించి, మున్సిపల్ పార్కు, భారీ కళ్యాణ మండపం నిర్మాణాలకు గల సాధ్యాసాధ్యాలను అధికారులతో చర్చించారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలపై అధికారులతో సమీక్షించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్, రెవిన్యూ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షేత్ర పురవీధుల్లో ఊరేగిన శ్రీనివాసుడు.



**శ్రీవారికి హారతులు ఇస్తున్న అర్చకులు.**

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 9 :**
ద్వారకాతిరుమల.ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని ఉభయ దేవేరులు, గోదాదేవితో శ్రీవారు శుక్రవారం క్షేత్ర పురవీధుల్లో ఊరేగారు.తిరువీధి సేవ భక్తులకు నేత్రపర్వమైంది.
తొలుత ఆలయ ఆవరణలో తొళక్క వాహనంపై స్వామి, అమ్మవార్లుతో పాటు గోదాదేవి ఉత్సవమూర్తులను ఉంచి అర్చకులు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి హారతులిచ్చారు.అనంతరం శ్రీవారి వాహనం ఆలయ ప్రధాన రాజగోపురం మీదగా క్షేత్ర పురవీధుల్లో గజలక్ష్మి, అశ్వాముతో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారి ని దర్శించారు. తిరువీధి సేవ అనంతరం ఆలయ ప్రధాన కూడలిలోని ధనుర్మాస మండపంలో స్వామి , అమ్మవార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# చరిత్ర చెప్పుకునేలా అభివృద్ధిపై చెరగని ముద్ర వేయాలి..!
## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జనవరి 09:**
చరిత్ర చెప్పుకునేలా మాచర్ల పట్టణ అభివృద్ధిపై చెరగని ముద్ర వేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధికారులకు సూచించారు.
శుక్రవారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో పట్టణ పరిధిలోని రోడ్ల విస్తరణ పనుల్లో భాగంగా మున్సిపల్, ఆర్ అండ్ బి, విద్యుత్, జాతీయ రోడ్ల అథారిటీ, గుత్తేదారుల ప్రతినిధులతో ఎమ్మెల్యే జూలకంటి సమీక్షించారు.
నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ, సైడ్ డ్రెయిన్లు, రోడ్డుకు ఇరువైపులా పచ్చదనం, పార్క్ సెంటర్ ఆధునీకరణ, సెంట్రల్ లైటింగ్ ఏర్పాట్లు వంటి వాటిపై తయారుచేసిన రోడ్డు మ్యాప్ ను ఆయన పరిశీలించారు.
సంబంధిత శాఖల అధికారులు నెలకొన్న చిన్న చిన్న అడ్డంకులను ఎమ్మెల్యేకు విన్నవించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ..
మాచర్ల పట్టణం నలుదిశల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, అధికారులు సమిష్టిసమన్వయంతో సుందరీకరణకు పాటుపడాలని కోరారు.
మొత్తం 4 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనుల్లో తలెత్తే సున్నితమైన సమస్యలను అధికారులు సమావేశాలు నిర్వహించి, ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముందే మొదలైన సంక్రాంతి సందడి
## ఒంటిమిట్టలో శ్రీ సాయి భారతి హై స్కూల్‌నందు ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ జనవరి 9:**
సంక్రాంతి పండుగకు ఇంకా కొన్ని రోజులు ఉండగానే ఒంటిమిట్టలో పండుగ వాతావరణం వెల్లివిరిసింది. స్థానికంగా ఉన్న శ్రీ సాయి భారతి హై స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలను సంప్రదాయబద్ధంగా, ఉత్సాహభరితంగా జరిగాయి. సంస్కృతి, సంప్రదాయం, ఆధ్యాత్మికత కలగలిసిన ఈవేడుకలుపాఠశాల ప్రాంగణాన్ని ఉత్సాహభరితంగా మార్చాయి.
ఈ సందర్భంగా చిన్నారులకు పెద్దలు సంప్రదాయ పద్ధతిలో భోగిపండ్లతో ఆశీర్వాద కార్యక్రమం నిర్వహించారు. పసుపుకుంకుమపూలతో పిల్లల తలపై భోగిపండ్లు పోసి ఆశీర్వదించడంతో పాఠశాల ఆవరణమంతా ఆనందంతో నిండిపోయింది.
ఈ దృశ్యం తల్లిదండ్రులు, గ్రామస్థులను విశేషంగా ఆకట్టుకుంది.గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించేలా విద్యార్థులు గొబ్బెమ్మ పాటలకు ఆడి పాడారు. అనంతరం భోగిమంటలు వేసి సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.
ప్రత్యేకఆకర్షణగాహరిదాసులసంకీర్తనలునిర్వహించారు. హరిదాసుల వేషధారణలో విద్యార్థులు ఆలపించినసంకీర్తనలుభక్తిభావాన్నిపెంపొందించాయి . అలాగే చెక్క భజనలు, కోలాటాలు కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చాయి. చెక్కల శబ్దాల మధ్య సాగిన భజనలు, సమన్వయంతో చేసిన కోలాటాలు అందరినీ మంత్ర ముగ్ధులను చేశాయి.
ఇవే ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణలుగా నిలిచాయి.విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసేలా ముగ్గుల పోటీలు నిర్వహించారు. రంగురంగుల ముగ్గులతో పాఠశాల ఆవరణం కనువిందు చేసింది. పండుగ శోభ మరింత పెరిగేలా ఆరటి బోదెలు, మామిడి ఆకులతో పాఠశాల మొత్తాన్ని అందంగా అలంకరించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామ తులసి, ప్రధానోపాధ్యాయుడు సుబ్బరామయ్య, ఉపాధ్యాయులుసురేష్, పద్మ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో సంప్రదాయ విలువలు, భారతీయసంస్కృతిపైఅవగాహనపెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు.మొత్తంగా శ్రీ సాయి భారతి హై స్కూల్‌లో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాలు ఒంటిమిట్ట ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపుగా నిలిచి, పండుగ ఆనందాన్ని ప్రతి ఒక్కరిలో పంచింది.

# చారిత్రాత్మక కట్టడాలను జీవం ఉట్టిపడేలా మలచాలి:-ఎమ్మెల్యే జూలకంటి







**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జనవరి 09:**
నియోజకవర్గ పరిధిలో చారిత్రాత్మక ఆలయ కట్టడాలను జీవం ఉట్టిపడేలా మలచాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎండోమెంట్ అధికారులను సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని సత్రశాల శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో రూ. 5 కోట్లతో రూపుదిద్దుకుంటున్న ఆలయ పునరాభివృద్ధిపై స్టేట్ ఎండోమెంట్ స్థపతి పరమేశ్వరప్ప, డీఈ శ్రీనివాసులతో సమీక్షించారు.
ఎండోమెంట్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి ఆలయం మొత్తం కలయ తిరిగారు. సనాతన ఆలయ వాస్తు ప్రకారం గర్భాలయం,
ఉప ఆలయాల నిర్మాణాలు జరగాలని వారిని కోరారు. ఆలయ ప్రాంగణంలోని దాదాపు 10 ఎకరాల్లో ఎండోమెంట్ అతిథి గృహం, విఐపి ల పార్కింగ్, సాంస్కృతిక కార్యక్రమాలకు మండపాలు వంటివి నిర్మించేందుకు రెవెన్యూ అధికారులతో స్థల పరిశీలన చేశారు. రెవెన్యూ మ్యాప్ ను సమీక్షించారు.
ఈ కార్యక్రమంలో రెవిన్యూ, ఎండోమెంట్ అధికారులు,కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పరిరక్షణలో...
## ప్రతినెల పీఎంఎస్ఎంఏ కార్యక్రమానికి వచ్చిన గర్భిణీ స్త్రీలకు అన్నప్రసాద భోజనాల అందించిన శాశ్వతదాత సముద్రాల ప్రకాష్ (యుఎస్ ఏ) ధర్మపత్ని రేణుక





**జనసముద్రంన్యూస్, కారంపూడి, జనవరి 9;**
పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల నందు ప్రతినెలా 9వ తేదీన గర్భిణీ స్త్రీల కొరకు పి.ఎం.ఎస్.ఎం.ఏ కార్యక్రమానికి వచ్చే గర్భిణీ స్త్రీలు, ఆశా వర్కర్లు, పేషెంట్లు, ఏఎన్ఎంఎస్ లు, ఎం ఎల్ హెచ్ పి ఎస్ లు, స్టాఫ్ కు 200 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీకి సహకరించిన దాతలు సముద్రాల ప్రకాష్(యుఎస్ ఏ) ధర్మపత్ని రేణుక కూతురు శృతి, కుమారుడు శ్రీకర్, సహకారంతో అన్న ప్రసాద భోజనాలు అందించడం జరిగింది. వెలుగురు శేషారావు ధర్మపత్ని భారతి పర్యవేక్షణలో ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, మహిళా కమిటీ సభ్యులు ఆతుకూరి అంజని, మాడిశెట్టి పుష్పలత, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, ఊటుకూరు వాణి, చిన్ని అనంతలక్ష్మి, మద్దు హైమావతి, చింతల శారద, గుండా ఈశ్వరి, బొగ్గవరపు రాజ్యలక్ష్మి,పల్లా పద్మ, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు డాక్టర్ లక్ష్మీ మౌనిక, డాక్టర్ రమ్య సి హెచ్ ఓ కే. మల్లయ్య, సూపర్వైజర్ మస్తాన్ వలి, హెల్త్ అసిస్టెంట్ ఎం లాలు నాయక్ తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దేహదారుఢ్యానికి క్రీడలు దోహదం ..!
## టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి





**జనసముద్రం న్యూస్, జనవరి 09:**
**పల్నాడు జిల్లా ప్రతినిధి**
దేహదారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయనిజూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయులు, టీడీపీ యువ నాయకులు గౌతమ్ జూలకంటి చెప్పారు.
శుక్రవారం మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలోని శ్రీ చిరుమామిళ్ల సుబ్బయ్య తాతయ్యగారి వార్షిక తిరునాళ్ల మహోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన స్టేట్ వాలీబాల్‌టోర్నమెంట్‌ప్రారంభోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
వాలీబాల్ టోర్నమెంట్ ను పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు, గురజాల డీఎస్పీ జగదీష్ తో కలిసి ప్రారంభించారు. అనంతరంక్రీడాకారులనుపరిచయం చేసుకుని, గ్రౌండ్ లో కొంత సమయం వాలీబాల్ ఆడి, సేద తీరారు.
**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...** క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా, ప్రాంతాల పట్ల స్నేహ భావ వాతావరణాన్ని నెలకొల్పడానికి సహకరిస్తాయని ఆయన వివరించారు. సుబ్బయ్య తాతయ్య గారి తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా టోర్నమెంట్ ఏర్పాటు చేయడం పట్ల కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో కోనరాజుపల్లె వి ఆర్ ఓ శ్రీనివాసులు

## 15 వేల రూపాయలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 9:**

అవినీతి నిరోధక శాఖ పన్నిన వలలో ఒంటిమిట్ట మండలం కోనరాజుపల్లె విఆర్ఓ శ్రీనివాసులు 15 మేల రూపాయలు లంచం తీసుకుంటూ శుక్రవారం మధ్యాహ్నం పట్టుబడ్డాడు. ఈ వార్త మండల వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. కడప అవినీతి నిరోధక శాఖ డిఎస్పి సీతారామారావ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కోనరాజు పల్లి కి చెందిన రాజారెడ్డి అతని సోదరుడు రమణారెడ్డిలో వ్యవసాయ పంపు సెట్టు సంబంధించి బోరు వేయడానికి వాల్టా చట్టం ప్రకారం తమ పొలం భూమిలోని సర్వేనెంబర్ 195, 201 కువెన్ ఓ సి కోసం స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. కాగా ఎన్ఓసి సర్టిఫికెట్ రిపోర్టు తయారుచేసి తనకు పంపాలని వీఆర్వో నుతాహసిల్దార్ ఆదేశించారు.





అయితే ఎన్ఓసి సర్టిఫికెట్ కావాలంటే తనకు ఇద్దరు రైతులు ఒక్కొక్కరు 9 వేల రూపాయల చొప్పున 18 వేల రూపాయలు చలానా 4 పేల రూపాయలు ఓ లంచం ఇవ్వాలని వీఆర్వోడిమాండ్ చేశాడు .లంచం ఇవ్వడం ఇష్టం లేని రాజారెడ్డి అనే రైతు కడప ఏసీబీ కార్యాలయంలో సంప్రదించాడు. ఏసీబీ సూచన మేరకు 16, వేలు రూపాయలు లంచం 4 వేలు రూపాయలు చలానా ఇస్తారని రైతు విఆర్ఓ తో ఒప్పందం చేసుకున్నాడు. ఇందులో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో ఏసీబీ వారు ఇచ్చిన 15 వేల రూపాయలుతాహసిల్దార్ కార్యాలయం వెనుకవైపున రాజా రెడ్డి అనే రైతు నుండి విఆర్ఓ శ్రీనివాసులు 15 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు ఈ మేరకు నగదు విఆర్ఓ ను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి కర్నూల్ ఏసీబీ కోర్టులో హాజరు పదుతున్నట్లు డి.ఎస్.పి తెలిపారు. ఈ కేసులో ఇంకా ఇతర అధికారుల ప్రమేయం ఉందా అనే విషయం దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు..ప్రభుత్వ అధికారులు ప్రజల పనిచేయడం విధి అని దాన్ని అధికారులు లంచం డిమాండ్ చేస్తే అవినీతి నిరోధక శాఖను సంప్రదించాలని ఆయన కోరారు.కడప అన్నమయ్య జిల్లాలో ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే 9440446191 తన ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని డిఎస్పి ప్రజలను కోరారు

# కూటమి అరాచక పాలనలో నష్టపోయిన వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలకు ఇన్సూరెన్స్‌తో భరోసా కల్పించాలి

## -అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి





**జనసముద్రంన్యూస్:అనపర్తి,కర్రిదుర్గారెడ్డి, జనవరి:9:**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి సంస్థాగత నిర్మాణ సమావేశంలో అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యుడు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కూటమి ప్రభుత్వ అరాచక పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. అనపర్తి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న దమనకాండను ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారని ఆయన అన్నారు.

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అధ్యక్షతన దివాన్ చెరువులోని డీవీబీ రాజు కల్యాణ మండపంలో తూర్పుగోదావరి జిల్లా స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ప్రసంగించిన డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ప్రజల పక్షాన సాగిస్తున్న పోరాటంలో జక్కంపూడి రాజా, వేణు తనకు పూర్తి స్థాయిలో అండగా నిలిచారని పేర్కొన్నారు. వారి సహకారం తనలోని మరో కోణాన్ని మరింత బలపరిచిందని తెలిపారు.

కూటమి పాలనలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడులు పెరిగిపోయాయని, కొన్ని ఘటనల్లో కార్యకర్తలు ప్రాణాలు కూడా కోల్పోయిన పరిస్థితులు తీవ్ర ఆవేదన కలిగిస్తున్నాయని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో పార్టీ కార్యకర్తలకు భద్రత కల్పించడంఅత్యవసరమని,అందుకోసంవైయస్ఆర్‌సీ పీ కార్యకర్తలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.పార్టీ తరఫున కార్యకర్తలకుపూర్తి భరోసా కల్పించి, పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త ధైర్యంగా ముందుకు సాగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# నిడమానూరు కియా షోరూమ్‌లో ‘న్యూ సెల్టోస్‘ కారును ఆవిష్కరించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

**గన్నవరం జనవరి 9 జనసముద్రం ప్రతినిధి సురేష్:**

విజయవాడ రూరల్ మండలం నిడమానూరులో ఉన్న ‘కియా కాసా‘ షోరూమ్‌లో సరికొత్త ‘న్యూ సెల్టోస్’ కారు ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ మరియు గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముఖ్య అతిథిగా విచ్చేసి షో రూమ్ ఎండి భగత్ తో కలసి కొత్త మోడల్ కారును మార్కెట్లోకి విడుదల చేశారు. ముందుగా షోరూమ్ ప్రతినిధులతో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి న్యూ సెల్టోస్ కారును ఆవిష్కరించిన ఆయన, స్వయంగా కారులో కూర్చుని అందులోని అత్యాధునిక సాంకేతికత, భద్రతా ప్రమాణాల గురించి అడిగి తెలుసుకున్నారు.






ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ఈ షో రూమ్ ద్వారా సుమారు 700 మందికి ఉపాధి కల్పిస్తున్న షోరూమ్ అధినేత భగత్ ను అభినందించారు. గన్నవరం నియోజకవర్గం కార్ షోరూమ్‌లకు, ఇతర వ్యాపారాలకు అత్యంత అనువైన ప్రాంతమని ఆయన పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న ఆయన, ‘నో చందా.. నో దందా’ నినాదంతో ఎటువంటి అవినీతికి తావులేకుండా పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్ వేస్తామని తెలిపారు.

నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు కియా సంస్థను రాష్ట్రానికి తీసుకువచ్చిన తర్వాత భారతదేశంలో అది ఐదవ అతిపెద్ద మార్కెట్ గా ఎదిగిందని, అదే రీతిలో ఈ కొత్త సెల్టోస్ మోడల్ కూడా విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో షో రూమ్ నిర్వాహకులు ప్రీతి , శృతి , రాము తదితరులు పాల్గొన్నారు.

# రాయవరంలో స్వర్గీయ నల్లమిల్లి మూలారెడ్డి విగ్రహ ఆవిష్కరణ

## ‘మీ భూమి మీ హక్కు’ బహిరంగ సభలో ప్రభుత్వ దిశానిర్దేశం

**జనసముద్రంన్యూస్:కర్రిదుర్గారెడ్డి,జనవరి:09 :**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ నల్లమిల్లి మూలారెడ్డి విగ్రహాన్ని రాయవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ప్రజాసేవకు అంకితమైన నాయకుడి స్మృతిని నిలిపే

ఈ కార్యక్రమం రాజకీయంగా కీలక సందేశాన్ని ఇచ్చింది.ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీలు సాన సతీష్, హరీష్, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట నియోజకవర్గ శాసనసభ్యుడు వేగుళ్ల జోగేశ్వరరావు, అనపర్తి శాసనసభ్యుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యువ నాయకుడు నల్లమిల్లి మనోజ్ రెడ్డి, అనపర్తి, మండపేట నియోజకవర్గాల కూటమి నాయకులు, తూర్పుగోదావరి జిల్లా కూటమి నాయకులు పాల్గొని బలమైన రాజకీయ ఐక్యతను ప్రదర్శించారు.ఈ సందర్భంగా స్వర్గీయ నల్లమిల్లి



మూలారెడ్డి గ్రామీణ రాజకీయాల్లో ప్రజల పక్షాన నిలిచిన నాయకుడిగా చేసిన సేవలను నాయకులు గుర్తు చేశారు. అధికారాలు ఉన్నా లేకున్నా ప్రజల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసిన వ్యక్తిగా ఆయనను స్మరించుకున్నారు.విగ్రహ ఆవిష్కరణ అనంతరం ‘మీ భూమి మీ హక్కు’ పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రసంగం చేశారు. భూ సమస్యల పేరుతో గతంలో జరిగిన అన్యాయాలను సరిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. భూమిపై ప్రజలకు ఉన్న హక్కులను కాపాడటం కూటమి ప్రభుత్వ ప్రధాన అజెండా అని పేర్కొన్నారు.రైతులు, పేదల భూములపై కన్నేసిన రాజకీయ శక్తులను ఎదుర్కొంటామని, ప్రజల ఆస్తుల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని ముఖ్యమంత్రి స్పష్టంగా హెచ్చరించారు. ప్రభుత్వ విధానాలకు ప్రజల మద్దతు అవసరమని, భూమి హక్కుల ఉద్యమంలో ప్రజలే భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.ఈ బహిరంగ సభకు మండపేట, అనపర్తి నియోజకవర్గాలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి రాజకీయంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# నేడు వెల్దుర్తి లో జరుగనున్న ప్రజాదర్బార్

## పాల్గొననున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, జనవరి 9 ;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేడు అనగా శనివారం ఉదయం 11 గంటలకు ప్రజాసమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ కార్యక్రమం జరుగును. కావున నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నారు.

**గమనిక..:** ప్రజా దర్బార్ లో పాల్గొనే ప్రతి ఒక్కరూ వినతి పత్రంతో పాటు వారి ఆధార్ కార్డును కూడా జత చేయవలసిందిగా శాసన సభ్యుల వారి



కార్యాలయం తెలియజేస్తుంది.

# నారాయణ విద్యాసంస్థలో మాస్టర్ షెఫ్ పోటీలు

**జనసముద్రంన్యూస్:అనపర్తి,కర్రిదుర్గారెడ్డి, జనవరి:09**





తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గం చదువుతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థుల మానసిక, శారీరక నైపుణ్యాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నారాయణ విద్యాసంస్థలో ఏజీఎం షేక్ అలీషా ఆధ్వర్యంలో మాస్టర్ షెఫ్ పోటీలు నిర్వహించబడ్డాయి.

ఈ పోటీలకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ వంటక నైపుణ్యాలను ప్రదర్శించారు.పోటీల్లో భాగంగా విద్యార్థులు తమదైన శైలిలో రుచికరమైన ప్రత్యేక వంటకాలను సిద్ధం చేసి, వాటి తయారీ విధానం, ఉపయోగించిన పదార్థాల గురించి వివరించారు. పిల్లల సృజనాత్మకతను ప్రతిబింబించే ఈ వంటకాలు కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు, విద్యార్థులను ఆకట్టుకున్నాయి. వంటకాల రుచిని ఆస్వాదించిన వారు పిల్లల ప్రతిభపై అబ్బురం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నందకుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న కళాత్మక శక్తిని సరైన దిశలో ప్రోత్సహిస్తే అద్భుతాలు సాధించగలరని తెలిపారు. విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికి నారాయణ విద్యాసంస్థ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం, బృందస్ఫూర్తి, సృజనాత్మక ఆలోచనలకు వేదిక కల్పించడం వంటి లక్ష్యాలతో ఈ మాస్టర్ షెఫ్ పోటీలు నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో ఆనంద్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ వెంకటరమణ, దివ్యశ్రీతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సంక్రాంతి సంబరాలు

**దొనకొండ జనవరి 9 జనసముద్రం :**




మండలంలోని పోలేపల్లి మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాల నందురైతన్నల పంట కోతల పండగగా పేరుగాంచిన సంక్రాంతి సంబరాలు పోలేపల్లి ఆదర్శ పాఠశాల నందు ఆదిమూలపు ప్రభుదాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.

సంప్రదాయ సంస్కృతి, ఆచారాలను విద్యార్థులకు దగ్గర చేసే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం పండుగ వాతావరణంతో కళకళలాడింది.

ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగల ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి.ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించడంతో పాటు భోగి మంటలు వెలిగించి పండుగ శుభారంభం చేశారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, పాటలు కార్యక్రమానికి మరింత హుషారును నింపాయి.తల్లిదండ్రులు తమ పిల్లలకు భారతీయ సంప్రదాయాలు, పండుగల విశిష్టతలను మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాల

ఈ విధంగా తెలియజేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. పండుగల ద్వారా విలువలు, సంస్కృతి నేర్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఆదిమూలపు ప్రభుదాస్ ఉపాధ్యాయురాలు పి పావని పాటు ఉపాధ్యాయ సిబ్బంది పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల నియోజకవర్గంలో ఇంటింటికి నీటి కుళాయి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 9 ;**

గతంలో ఎన్నడూ లేనివిధంగా కూటమి ప్రభుత్వంలో మాచర్ల నియోజకవర్గం యొక్క రూపురేఖలు మారిపోతున్నాయి. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కృషితో.. నిరంతరం మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి కొరకు శ్రమిస్తూ ,అభివృద్ధి దిశలో నడిపిస్తూ....“అమృత జలజీవన్“ పథకం క్రింద 124 కోట్ల రూ.ల వ్యయంతో మాచర్ల నియోజకవర్గం లోని ప్రతి ఇంటికి నీటి కుళాయి ని అందించడం జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు తెలిపారు.

# సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి.





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 9:**

ద్వారకాతిరుమల. నల్లజర్ల శశి స్కూల్ మరియు కళాశాల లో సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బసవన్నల నృత్యాలు, హరిదాసుల కీర్తనలు, విద్యార్థినుల కోలాటాలు అలరించాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే వేషధారణలతో విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అలరించాయన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు భవిష్యత్ తరాలకు చేరాలన్నదే ఈ కార్యక్రమాల ఉద్దేశమన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యుద్ధనపుడి బ్రహ్మరాజు, సొసైటీ అధ్యక్షులు రావూరి వెంకటరమణ, కూటమి నాయకులు, స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 18న ఖమ్మం పట్టణంలో జరిగే

## సిపిఐ పార్టీ శత వసంతాల వేడుకలను జయప్రదం చేయండి

- భారత గడ్డపై సిపిఐ కి వందేళ్లు
- సిపిఐ ఏరియా కార్యదర్శి కామ్రేడ్ చక్రవరం సత్యనారాయణ రాజు పిలుపు

**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, జనవరి 9;**




పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణంలోని వినుకొండ రోడ్డు బేవరేజ్ కార్పొరేషన్ వద్ద ఆయన మాట్లాడుతూ.. జనవరి 18వ తేదీన ఖమ్మం పట్టణంలో సిపిఐ శత వసంతాల వేడుకలు ఘనంగా జరగనున్నాయని, దానికి కార్యకర్తలందరూ నరసరావుపేట నియోజకవర్గ నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ వంద సంవత్సరాల ప్రస్థానంలో ఎన్నో పోరాటాలు, ఎన్నెన్నో త్యాగాలు చేసిందని, భూమి కోసం,భుక్తి కోసం,ప్రజల విముక్తి కోసం పోరాడిన పార్టీ సీపిఐ అని, సంపూర్ణ స్వతంత్రం కావాలని నినదించిన పార్టీ సిపిఐ అని వారన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ మండల కార్యదర్శి కోయి శ్రీను, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కే చిన్న జాను సైదా, సిపిఐ నాయకులు లక్ష్మీరెడ్డి నాగిరెడ్డి, సురేందర్ రెడ్డి ,వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## బ్రదర్ జోసఫ్ తంబి వర్ధంతి వేడుకలు,పెద్దవుటపల్లి నవదిన ప్రార్ధనలు ఆరవ రోజు







**గన్నవరం ,జనసముద్రం ప్రతినిధి సురేష్:**
తంబి వర్ధంతి వేడుకలలో భాగంగా నవదిన ప్రార్ధనలు ఆరవ రోజుకు చేరుకున్నాయి.
ఈ రోజు రెవ.ఫాదర్ పతివాడ జోసఫ్ ప్రభాకర్ విచారణ గురువులు (ద్రాక్షారామం, విశాఖపట్నం మేత్రాసనం) దివ్యబలిపూజ సమర్పించారు.
సందేశం లో "పాప సంకీర్తనం, ఆవశ్యకత అనుగ్రహం" అనే అంశం గురించి మాట్లాడుతూ, కతోలిక జీవితంలో పాప సంకీర్తనం ఒక దివ్య సంస్కారం. కతోలిక గురువు క్రీస్తు స్థానం లో వుండి ప్రజలకు దేవుని మన్నింపును దయచేస్తారు. ఇలాంటి గొప్ప అవకాశాన్ని నేటి కతోలిక విశ్వాసులు సద్వినియోగ పరచుకోలేక పోవుచున్నారు.
కనుక పాప సంకీర్తనం ఆవశ్యకత దానిలో వున్న దివ్యానుగ్రహమును ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆయన కోరారు.బ్రదర్ జోసఫ్ తంబి గురించి మాట్లాడుతూ, తంబి ఈ విషయంలో మనందరికీ గొప్ప ఆదర్శమని ఎక్కడ గురువు కనిపించినా మంచి పాప సంకీర్తనం చేసేవారని అందుకే ఆయన పవిత్ర జీవితాన్ని జీవించి దేవునితో,తోటివారితో సఖ్యత కలిగి జీవించారు. పాప మన్నింపు కోసం ఎన్నో దానధర్మాలు, పుణ్యయాత్రలు వంటివి చేస్తూ వుంటాము. కానీ వీటన్నింటి కన్నా పాపసంకీర్తనం ఉత్తమమైనదని గుర్తుచేశారు.నేటి నవదిన ప్రార్ధనలో సంతానం కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.
ఈ రోజు కొనియాడిన తుట్టగుంట, వీరపనేని గూడెం, మెట్లపల్లి సంఘస్థులు, మరియదళం సభ్యులు మరియు సి ఎఫ్ ఎం బాలకృష్ణ,ఎస్ ఎస్ సిస్టర్లు (ఆత్కూరు) కోసం ప్రార్ధించారు.నేడు గురుత్వ పట్టాభిషేక వార్షికోత్సవం జరుపుకుంటున్న విచారణ గురువులు (పెద్దవుటపల్లి) రెవ. ఫాదర్ అభిలాష్ గోపు కేక్ కట్ చేశారు.ఫాదర్లు, కన్యాస్త్రీలు, బ్రదర్లు, సంఘస్థులు ఫాదర్ కి శుభాకాంక్షలు తెలియచేశారు.
గురుత్వ పట్టాభిషేక వార్షికోత్సవం జరుపుకుంటున్న పాదర్ అభిలాష్ గోపు రెక్టర్,సహాయక గురువులు సన్మానించారు.ఈ నాటి దివ్యబలిపూజ సమర్పించిన ఫాదర్ పతివాడ జోసఫ్ ప్రభాకర్ తంబి పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ జోసఫ్ పాలడుగు, విచారణ గురువులు అభిలాష్ గోపు,సహాయక గురువులు కలిసి సన్మానించారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఉత్తమ కార్యకర్తకొలిమి పక్కిరయ్య కు ప్రశంస పత్రాలు అందజేసిన డాక్టర్. మండిపల్లి లక్ష్మీ

### ప్రసాద్ రెడ్డి ప్రతి టీడీపీ కార్యకర్త సైనికుడిగా పని చెయ్యాలి...

**.లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 9:**
తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ,క్రమశిక్షణతో పార్టీ తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను ,అభివృద్ధిని ప్రజలకు వివరించి ఉత్తమ కార్యకర్తలాగా ఎంపికయ్యిన వారికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అభినందించారు.
రాయచోటి నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులతో కలిసి రాయచోటి మంత్రి క్యాంపు కార్యాలయంనందుప్రశంసాపత్రాలనుఅందజేశారు.
ఈ సందర్భంగా పార్టీ కోసం పనిచేసే వారికి తగిన



గుర్తింపు లభిస్తుందన్నారు.
రాబోవు రోజుల్లో కూడా పార్టీ కోసం మరింత కృషి చేయాలని వారికి సూచించారు.
పార్టీ కోసం కష్టపడిన తమరిని గుర్తించి ప్రశంసా పత్రాలను అందించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, వారి సోదరులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి, యువనాయకులు మౌర్యారెడ్డిలకుప్రత్యేకకృతజ్ఞతలుతెలియజేశారు.
.ప్రశంస పత్రాలు అందుకున్న వారు మరింత బాధ్యతగా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు...
.ఈ కార్యక్రమంలో మాకసూద్, చిత్తకుంటపల్లి బాబు, రిజవాన్, టీటీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్నేషనల్ బిజినెస్ స్కూల్‌లో త్రిష్ణ 2కె26 ఉత్సవాలకు శ్రీకారం

- పరిశ్రమవిద్య సమన్వయానికి వేదికగా త్రిష్ణ
- పరిశ్రమవిద్య సమన్వయాన్ని ప్రతిబింబించిన ప్రారంభ కార్యక్రమం

**శంకర్ పల్లి, (జనసముద్రం న్యూస్ ,జనవరి09):**
ఇంటర్నేషనల్ బిజినెస్ స్కూల్ హైదరాబాద్ తమ వార్షిక మేనేజ్‌మెంట్, సాంస్కృతిక ఉత్సవం 'త్రిష్ణ 2కె26'ను పరిశ్రమల నాయకులు, విద్యావేత్తలు, స్పాన్సర్లు, విద్యార్థుల విశిష్ట పాల్గొనుడితో ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బి ఎన్ వై ప్రధాన స్పాన్సర్లుగా వ్యవహరించగా, అభిరూపా కన్స్ట్రక్షన్స్ సహకారంతో, లివి కేఫ్ అండ్ కిచెన్ మద్దతు అందించింది.
ఈ ప్రారంభోత్సవం ఇంటర్నేషనల్ బిజినెస్ స్కూల్ హైదరాబాద్ అనుసరిస్తున్న అనుభవాత్మక విద్య, నాయకత్వ అభివృద్ధి లక్ష్యాలను ప్రతిబింబించింది.
సీనియర్ అధ్యాపకులు, సంస్థాధికారులు, కార్పొరేట్ ప్రతినిధులు పాల్గొని పరిశ్రమవిద్యాసంస్థల మధ్య ఉన్న బలమైన అనుబంధాన్ని హైలైట్ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజశేఖర్ తోట, ఆడిట్ వన్ జిఎంబిహెచ్ సంస్థ సహ-వ్యవస్థాపకుడు, సీటీవో, బ్లాక్‌చెయిన్ సెక్యూరిటీ, వెబ్ 3 ఆడిటింగ్ సొల్యూషన్లు, సాంకేతిక ఆవిష్కరణలపైతన అభిప్రాయాలను పంచుకున్నారు. ఏఐ, ఎంఎల్, బ్లాక్‌చెయిన్ రంగాల్లో విశేష




అనుభవం కలిగిన ఆయన సామాజిక ఆవిష్కరణలు, సాంకేతిక సాధికారత రంగాల్లో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి నీల్ రత్న (డిప్యూటీ జనరల్ మేనేజర్), బి ఎన్ వై నుంచి ఆర్. జోయెల్లాన్ ఆంద్రూ ఫెర్నాండెస్ (సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఫండ్ అకౌంటింగ్), బ్యాంక్ ఆఫ్ బరోడా నుంచి రోహిత్ కుమార్ విజయ్ (డిప్యూటీ రీజనల్ మేనేజర్) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అభిరూపా కన్స్ట్రక్షన్స్ డైరెక్టర్లు ఎం. అనిత, ఎం. లక్ష్మీనారాయణ, జే. భాస్కర్ రావు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు.
కార్యక్రమం సాంప్రదాయ దీప ప్రజ్వలనంతో ప్రారంభమై, భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే శాస్త్రీయ నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా స్టూడెంట్ ఆక్టివిటీస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ మాధవి గరికపర్తి త్రిష్ణ




2కె26 లక్ష్యం, విస్తృతి, విద్యార్థులకు లభించే అనుభవాత్మక అభ్యాస అవకాశాలను వివరించారు.
ప్రారంభోత్సవంలో త్రిష్ణ 2కె26 జెండా ఆవిష్కరణ, అతిథుల సత్కార కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా జాతీయ నిర్మాణ క్లబ్ 'క్లబ్ సంకల్ప్' వార్షిక మ్యాగజైన్ 'పహెల్' 10వ సంచికను ఆవిష్కరించారు. "ది న్యూ లీడర్షిప్ కోడ్" అనే థీమ్‌తో రూపొందిన ఈ సంచిక ఆధునిక నాయకత్వ విలువలను ప్రతిబింబిస్తుంది.కార్పొరేట్ ప్రతినిధులు విద్యార్థి నిర్వాహకుల ఉత్సాహం, వృత్తిపరమైన దృక్పథం,సమర్థవంతమైననిర్వహణనుప్రశంసించారు. స్పాన్సర్లు, అధ్యాపకులు, మీడియా ప్రతినిధులు, విద్యార్థుల సమిష్టి కృషికి కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమం ముగిసింది. త్రిష్ణ 2కె26 మేనేజ్‌మెంట్ నైపుణ్యం,సాంస్కృతికవ్యక్తీకరణ,నాయకత్వ వికాసాన్ని సమన్వయపరిచే వేదికగా నిలవనుంది.

## కుర్మేడు నవోదయ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**చింతపల్లి జనవరి 9 (జనసముద్రంన్యూస్):**
చింతపల్లి మండలం కుర్మేడు నవోదయ పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా సంక్రాంతి పండుగకు ప్రత్యేక ఆకర్షణగా ముగ్గుల పోటీలను నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అనంతుల జంగయ్య మాట్లాడుతూ, విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలు, కట్టుబాట్లు గుర్తుండేలా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని తెలిపారు.
పండుగల ప్రాముఖ్యతను విద్యార్థులకు



తెలియజేయడం ద్వారా సాంస్కృతిక విలువలు పెంపొందుతాయని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు



అనంతల వంశీకృష్ణ, పాండు వెంకటేష్, శిరీష, సంధ్యారాణి, మమత, కావ్య, స్వప్న, శివాని, దివ్య, మాలతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## సమస్యలపై అభివృద్ధి పనులపై మొదటి పాలకవర్గ సమావేశం



**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, జనవరి 9, 2026:**
శుక్రవారం ముష్టికుంట్ల గ్రామపంచాయతీ ఆఫీస్ లో సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు అధ్యక్షతన మొదటి పాలకవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ సమస్యలపై, అభివృద్ధి పనులపై మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సీతయ్య, పంచాయతీ సెక్రెటరీ సైదులు, వార్డ్ మెంబర్లు సీతా మహాలక్ష్మి, వీరయ్య, రమ్య, ముస్తఫా, త్రివేణి, రామారావు, యశోద, ప్రకాష్, నాగ మల్లికా పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసిన విద్యార్థి యువజన సంఘాల ఐక్య కార్యాచరణ కమిటి




**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, పల్నాడు జిల్లా,జనవరి 9 :**
విద్యార్థి యువజన సంఘాల నాయకులపై అక్రమ కేసులు, రౌడీషీట్లు ఎత్తివేయాలని ఎత్తివేయాలని, పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని, ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వం ఆధీనంలో నడపాలని, ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరుతూ శుక్రవారం జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట విద్యార్థి యువజన సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది.

## మనీషా హై స్కూల్ నందు ఘనంగా ముందస్తు సంక్రాశీతి సంబరాలు





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 9 :**
లక్కిరెడ్డిపల్లి మండలంలోని మనీషా హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.
**ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఇ షైనీ రెడ్డి**
విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మన సంస్కృతి-సంప్రదాయాల ప్రాధాన్యతను వివరించారు. చిన్నారులకు సంప్రదాయ బోగీ పండ్లు వేసి ఆశీర్వదించడం ద్వారా వేడుకలకు మరింత ప్రత్యేకతను తీసుకువచ్చారు.ప్రిన్సిపాల్ ఈ వి కృష్ణ చైతన్య రెడ్డి నేతృత్వంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కలిసి ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.
సంక్రాంతి వేడుకలు విద్యార్థుల్లో ఐక్యత, ఆనందం, భారతీయ సంస్కృతిపై గౌరవాన్ని పెంపొందించాయని ఈ సందర్భంగా తెలియజేశారు.
ఇలాంటి వేడుకలు పిల్లలలో సంప్రదాయ విలువలను బలపరిచి,వారిసర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని మనీషా హై స్కూల్ యాజమాన్యం ఆకాంక్షించింది.
ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## దేవులపల్లి నారాయణ ను పరామర్శించిన మధుబాబు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 9 ;**
అనారోగ్యంతో బాధపడుతున్న మాచర్ల పట్టణానికి చెందిన దేవులపల్లి నారాయణ ని శుక్రవారం పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ ,(పూడా ఛైర్మన్) చిరుమామిళ్ళ మధుబాబు స్వయంగా నారాయణ ఇంటికి వెళ్లి పరామర్శించారు.

## సంక్రాంతి సంబరాలో ముగ్గుల పోటీలు.



ముగ్గుల పోటీలలో గెలిచిన వారికి బహుమతులు అందజేస్తున్న కూటమి నేతలు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 9 ద్వారకాతిరుమల.:**
గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు నియోజకవర్గంలోసంక్రాంతి సంబరాల్లో భాగంగా ద్వారకాతిరుమల మండల సమాఖ్య ఆధ్వర్యంలో ద్వారకాతిరుమల గ్రామం చెరువు వీధిలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు .
పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.
విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. ముగ్గులు వేసే కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, ద్వారకాతిరుమల మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, జనసేన పట్టణ అధ్యక్షులు కోట అంజిబాబు, బిజెపి పట్టణ అధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు మొగతడకల లక్ష్మీ రమణి, టిడిపి అధ్యక్షులు పాకనాటి శేషుబాబు, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు మహంకాళి గంగాధర్ ,టిడిపి ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళు, తేలు భరత్, కూటమి నాయకులు కార్యకర్తలు, డ్వాక్రా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ డాక్టర్ రమణ సతీమణి కు నివాళి అర్పించి, కుటుంబాన్ని పరామర్శించిన కేశవరెడ్డి

**జనసముద్రంన్యూస్, దుర్గి, జనవరి 9;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి గ్రామం నకు చెందిన ఆర్ఎంపీ డాక్టర్ రమణ సతీమణి కన్యాకుమారి అనారోగ్యం కారణంగా మరణించారు. విషయం తెలుసుకున్న మాచర్ల టీడీపీ సీనియర్ నాయకులు యెనముల కేశవరెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## చిన్నారి లాస్య చౌదరిని ఆశీర్వదించిన కేశవరెడ్డి



**జనసముద్రం న్యూస్, మాచర్ల, జనవరి 9;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కళ్యాణ మండపం నందు శుక్రవారం జరిగిన బెల్లంకొండ వారి పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారి లాస్య చౌదరి ని మాచర్ల పట్టణ టిడిపి సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి ఆశీర్వదించారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram